# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 2, నవంబర్ 2024 | 16 పేజీలు


## మీ ఇద్దరూ చేయాల్సింది పాదయాత్ర కాదు.. మోకాళ్ల యాత్ర

**మోదీపై కాంగ్రెస్ యుద్ధం దేని కోసం?**

**దీపావళి దాటినా రాజకీయ బాంబులు పేల్చలేదేం?**

**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



కరీంనగర్, ప్రభాతవార్త: కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఆరు గ్యారంటీల పేరతో ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చాక మోసం చేసిన రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్‌దైతే, 10 ఏళ్ల పాలనలో ప్రజలను అడుగడుగునా మోసం వేసిన కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌ది.

2లో...

# ప్రజల భవిష్యత్తును నిర్ణయించేది కుల గణన




- సర్వే సక్సెస్‌కు ప్రజలందరూ సహకరించాలి
- కులాలపై తప్పుడు సమాచారం ఇస్తే కఠిన చర్యలకు సిఫార్సు చేస్తాం
- బాధ్యులపై సీరియస్ యాక్షన్
- ఎవరు మిస్ కావద్దు
- ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నది
- ప్రజల ఆశలను బీసీ కమిషన్ వమ్ము చేయదు
- ఎవరి ఒత్తిడికి తలొగ్గదు
- ఉన్నది ఉన్నట్లు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇస్తాం

**బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్**

కరీంనగర్, ప్రభాత వార్త: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 6 నుంచి చేపడుతున్న కుల గణన సమగ్ర కుటుంబ సర్వే ప్రజల భవిష్యత్తును నిర్ణయిస్తుందని బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ వెల్లడించారు. ఇది బృహత్తర కార్యక్రమాన్ని ఇందులో ఎవరు మిస్ కాకుండా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

2 లో..

2 లో..

## ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎటువంటి తప్పులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం రోజున జగిత్యాల జిల్లాలోని చిలుకవాడ, పోచమ్మవాడ, అరవింద్‌నగర్, మల్యాల మండలంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది రాజకీయ, కుల సర్వే(సమగ్ర ఇంటింటి సర్వే)లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని కలెక్టర్ పరిశీలించారు.



2 లో..

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- చికిత్స పొందుతున్న విద్యార్థినీలకు పరామర్శ



2 లో..

## పూర్తి స్థాయిలో విద్యార్థినిలకు మెరుగైన వైద్యం అందించాలి

ముత్తారం, ప్రభాతవార్త: తీవ్రమైన దగ్గుతో అస్వస్థతకు గురై హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ముత్తారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినీలు పూర్తి స్థాయిలో కోలుకునే వరకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు.

# ప్రజల భవిష్యత్తును నిర్ణయించేదే కుల గణన






మొదటి పేజి తరువాయి...

కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, సభ్యులు తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను ఖరారు చేస్తే చేసే అంశంపై కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిదిలో బహిరంగ విచారణ నిర్వహించారు. 10 గంటల నుంచి 7 గంటల వరకు వివిధ బీసీ కుల సంఘాలు, ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. దాదాపు 9 గంటల పాటు ఓపికగా అందరి ఉంచి విన్నపాలు అందుకున్నారు. సాయంత్రం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ సభ్యులతో కలిసి విలేకరుల సామవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు సమగ్ర కుంటుంబ సర్వే మిస్ అయితే మళ్ళీ ఎప్పుడు జరుగుతదో తెలియదని, రాష్ట్రంలో ఏ కులాల వారు ఎంతమంది ఉన్నారు. బీసీలు, ఓసీలు, ఎస్సీ ఎస్టీలుమైనార్టీలు సంచార జాతులు ఎంతమంది ఉన్నారో ఈ సర్వే ద్వారా వెళ్లడవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో రాష్ట్రంలో ప్రజల ఆర్థిక, సామాజికి పరిస్థితిని అంచానా వేయడానికి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రజలందరూ ఈ సర్వేను విజయవంతం చేయాలని కోరారు. ప్రజల ఆశంలో బీసీ కమిషన్ వమ్ముచేయదని, వారి ఆశయాల కనుగుణంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఎవరి ఒత్తిడికి తలోగ్గే ప్రసక్తి లేదని బీసీల రిజర్వేషన్ అంశాలపై ఉన్నది ఉన్నట్లు క్షేత్రస్థాయి పరిశీలనకు సంబందించిన విజ్ఞప్తులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. దీనికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. తాము ప్రతి అడుగును జాగ్రత్తగా వేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవంబర్ 6 నుంచి 90 వేల మంది ఎన్యుమారేటర్లతో సమగ్ర కుటుంబ సర్వే జరపబోతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కుల సంఘాలు, ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని ఎవరినీ ఇందులో నుంచి విస్మరించవద్దని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ప్రజల్లో లేనిపోని అపోహాలు సృష్టించకుండా సర్వేకు సహకరించాలని కోరారు. కోర్టులంటే తమకు అపార గౌరవం ఉన్నదని, వాటి ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తామన్నారు. బీసీ కమిషన్ నిర్విఘ్నంగా బీసీల సామాజిక ఆర్థిక పరిస్థితులను పర్యవేక్షించేదుకు నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. బీసీలకు సంబంధించిన అనేక సమస్యలు కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. వాటిపై సమగ్రంగా క్రోడీకరించి తగిన నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రజలు సహకరించాలని, బీసీ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజల వెంట ఉండాలని సూచించారు. గత బిఆర్ఎస్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే నివేదిక ఎక్కడుందో ఆ దేవుడికి కూడా తెలియదన్నారు. సమగ్ర కుటుంబ సర్వేను ఎన్యుమారేటర్లు చాలా జాగ్రత్తగా నిర్వహించాలని, ఎవరైనా కులాలపై తప్పుడు సమాచారం ఇస్తే కఠిన చర్యలకు సిఫార్సు చేస్తామని హెచ్చరించారు. సమగ్ర సర్వేలో ఎన్యుమరేటర్లు ఉన్నది ఉన్నట్లు వివరాలు నమోదు చేయాలని సూచించారు. బహిరంగ విచారణలో పేరు తెలియని కులాలు సైతం తమ దృష్టికి వచ్చాయని, వారి బాధలు హృదయ విదాకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయపరమైన అన్ని విషయాలను క్రోడీకరించి ప్రభుత్వానికి ఇవేదిక అందజేస్తామని బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ తెలిపారు. బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయప్రకాశ్ రావు మాట్లాడుతూ బహిరంగ విచారణలో బీసీ కులాలు, జాతుల్లో నెలకొన్న ఆవేదన తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. తమ దృషికి తీసుకువచ్చారని తెలిపారు. కమ కమిషన్ పట్టుదలతో బీసీలకు రిజర్వేషన్ల కల్పనకు ముందుకెళ్తుందని తెలిపారు. ఈ సర్వేను ప్రజలందరూ విజయ వంతం చేయాలని ఏ ఒక్కరు విస్ కావద్దని కోరారు. బీసీ కమిషన్ సభ్యుడు తిరుమలగిరి సురేందర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేను ఎన్యామరేటర్లు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ సర్వేతోనే విద్య ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ల ప్రజల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని తెలిపారు.

### ప్రజలంతా కలిసికట్టుగా సర్వేను విజయవంతం చేయాలి
### కరీంనగర్ జిల్లా కలెక్టర్ సమేలా సత్పతి

ప్రజల సంక్షేమానికి నవంబర్ 6 నుంచి ప్రభుత్వం చపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేను ప్రజలంతా కలిసికట్టుగా విజయవంతc చేయాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. బీసీల రిజర్వేషన్ అమలుకు విచారణ జరిపేందుకు బీసీ కమిషన్ చైర్మన్ సభ్యులు జిల్లాలో పర్యటించారిని తెలిపారు. బీసీ కులాల ప్రతినిధులు, నాయకులు, ప్రజల నుంచి అన్ని వివరాలను విజ్ఞప్తులను వారు స్వీకరించారని చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వేకి సంబంధించిన హౌస్ లిస్టింగ్ ఎక్ససైజ్ శుక్రవారం నిర్విహించామని వెల్లడించారు. వెనుకబడిన తరగతుల వారి ఆవేధనను బీసీ కమిషన్ ఆలకించిందని చెప్పారు. వైద్య, ఉద్యోగ రాజకీయ పరంగా వారికి రిజర్వేషన్లు కల్పించే అంశంపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ కులగణన సర్వేకు ప్రజలంతా సహకించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధేశాలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం ముందుకెళ్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, పెద్దపల్లి కలెక్టర్ శ్రీ కోయ హర్ష, జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్, సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్లు జిల్లా ఉన్నతాధికారులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి





మొదటి పేజి తరువాయి...

ఈ సందర్బంగా కలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని కలెక్టర్ పరిశీలించారు. గ్రామాల్లో అధికారులు ఇచ్చిన మ్యాప్ ఆధారితంగా నాలుగు జోన్లుగా విభజించి, అధికారులు సమన్వయంతో సమగ్ర కుటుంబ సర్వేను ఎటువంటి తప్పులు లేకుండా పక్కాగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే అయిన ప్రతి ఇంటిగోడపైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ వారికి కేటాయించిన బ్లాకులలోని ప్రతి కుటుంబానికి సంబంధించి షెడ్యూల్ పార్ట్ 1 అంఢ్ 2 లలోని 75 ప్రశ్నలతో కూడిన కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. ప్రతి ఇంటిలోని వారితో గౌరవంగా, హుందాగా వ్యవహరించి, ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన, నిజాయితీతో కూడిన సమధానాలను సేకరించాలని, ఈ సర్వే యొక్క ప్రధాన ఉద్దేశంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్దనుండి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారంలోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్ణీత సమయం లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, జిల్లా సహకార అధికారి మనోజ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ చిరంజీవి, మెప్మా, ఏవో శ్రీనివాస్, తహశీల్దార్, ఎంపిడివో, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మీ ఇద్దరూ చేయాల్సింది పాదయాత్ర కాదు..
# మోకాళ్ల యాత్ర

మొదటి పేజి తరువాయి...

మీ ఇద్దరు చేయాల్సింది పాదయాత్ర కాదు మోకాళ్ల యాత్ర అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. ఇద్దరూ కలిసి అటు నుంచి ఒకరు ఇటు నుంచి ఒకరు పాదయాత్ర చేసుకోండన్నారు. బీఆర్ఎస్ హయాంలో నేను పాదయాత్ర చేస్తే మాపై దాడి చేయించింది బీఆర్ఎస్ గూండాలు కదా? ప్రజలు తిరగడడితే అనాడు తోక ముడిచారు. మూసీపై పాతయాత్ర చేస్తానంటున్న రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలను అమలు చేశామని చెప్పుకుంటూ పాదయాత్ర చేసే దమ్ముందా నిజంగా అట్లా చేస్తే ప్రజలే తిరగబడతారు. అసలు కాంగ్రెస్ వన్నీ ఉత్తి మాటలే, దీపావళికి ముందే రాజకీయ బాంబులు పేలుతాయన్నారు కానీ అందరి ఇండ్లల్లో పటాకులు పేలినయ్ కానీ రాజకీయ బాంబు మాత్రం పేలలే అన్నారు. అవినీతికి పాల్పడిన కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయకుండా మూసీ పునరుజ్జీవం పేరుతో కాంగ్రెస్ నేతలు ప్రజలను తప్పుదోవ్వ పట్టిస్తున్నారని అన్నారు. యుద్ద ప్రాతిపదికన ప్రజలకిచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలన్నారు.

## పూర్తి స్థాయిలో విద్యార్థినీలు
# కోలుకునే వరకు మెరుగైన వైద్యం

మొదటి పేజి తరువాయి...



హైదరాబాద్ జుబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముత్తారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినీలు రక్షిత, రేవతి, సునీత ఆయన శుక్రవారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థినీలు కోలుకునే వరకు ప్రత్యేక మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆయన వెంట ప్రభుత్వ చీఫ్ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉన్నారు.

## అకాల వర్షాలతో అన్నదాతల్లో ఆందోళన

**ఓదెల, ప్రభాత వార్త:** అకాల వర్షాలతో మండలంలోని అన్నదాతల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. పంట చేతికొచ్చే ఈ సమయంలో అకాల వర్షం అన్నదాతల కు అపార నష్టాన్ని తీసుకువచ్చే విధంగా మారింది. కొన్నిచోట్ల వరికోతలు ప్రారంభం కావడం, మరికొన్ని చోట్ల ధాన్యం కల్లాలకు చేరడంతో వర్షం కల్లాలను ముంచెత్తింది. ఆరుగాలం శ్రమించే రైతులకు పంట చేతికి వచ్చే సమయంలో ఏదో విధంగా నష్టాన్ని తీసుకువస్తుండడంతో వారి కష్టానికి ఫలితం దక్కకుండా పోతుంది. వ్యయప్రయాసలకు ఓర్చుకోని అందినంతా పెట్టుబడి పెట్టి ఆశతో ఉన్న రైతులకు ఈ అకాల వర్షాలు అవరోధంగా మారాయి. మరో రెండు మూడు రోజులు ఓ మోస్తారు వర్షాలు పడతాయని సంకేతాలు ఉండడంతో రైతులు మరింత ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం జిల్లా అధికార యంత్రాంగం మాట్లాడుతూ రెండుమూడు రోజుల పాటు వాతావరణం అనుకూలంగా ఉండే అవకాశాలు లేదు కాబట్టి కోతలను తాత్కలికంగా వాయిదా వేసుకోవాలని ఆయన సూచించారు. కోతలు నిర్వహిస్తే వరి ధాన్యాన్ని నిర్ధేశించిన తేమ శాతం 17 శాతం వచ్చే వరకు ఆరబెట్టుకునేందుకు అవకాశం ఉంటుందని, పచ్చి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకోని వస్తే ధాన్యం తరుగుతో రైతాంగం నష్టపోయే అవకాశం ఉంటుందని సూచించారు.

# ఐదు లక్షల విలువ గల కాపర్ వైర్ దొంగల అరెస్టు..

## - ఇద్దరు రిమాండ్ - దొంగతనాలపై పోలీసుల ఉక్కుపాదం..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం వ్యాపార కేంద్రం కావడంతో, నిత్యం ఇక్కడికి సుమారు 100 గ్రామాల ప్రజలు వచ్చి పోతుంటారు. అందులోను మంగళవారం అంగడిలో చిన్న చిన్న దొంతనాలు జరుగుతూ ఉంటాయి. విలువ గల సెల్ఫొఓన్‌లు, ఒంటరిగా ఉన్న మహిళల మెడలో ఉన్న బంగారు గొలుసులు, తాళాలు వేసిన ఇండ్లలో దొంగతనాలు జరుగుతుంటాయి. ఇటీవల వరుసగా రెండు మూడు దొంగతనాలు జరగడంతో జమ్మికుంట సిఐ వరంగంటి రవి ఆధ్వర్యంలో దొంగతనాలను చేదించేందుకు డేఫూ కండ్లతో దృష్టి సారించారు. ఇటీవల వృద్దురాలి మెడలో గొలుసు ఎత్తుకెళ్లిన దొంగను 24గంటల వ్యవధి లోనే గుర్తిచి, అరెస్టు చేసి సొత్తు స్వాదీనం చేసుకున్నారు. ఇదిఇలా ఉండగా.. రైల్వే శాఖకు చెందిన ఒక ప్రైవేట్ కాంట్రాక్టర్ గోదాంలో నిల్వ ఉంచిన సుమారు 5లక్షల రూపాయల విలువ చేసే 500 కిలోల కాపర్ వైరును గత నెల 29న దొంగలించారు. ఈ సంఘటనపై గోదాం ఇంచార్జి జగదీష్ దాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసుల నమోద చేసి, జమ్మికుంట పోలీసులు 48గంటల వ్యవధిలోనే, సీసీ కెమెరాల ఆధారంగా బండవతి సందీప్అ నే వ్యక్తి, మరో బాలుతో కలిసి వైరును దొంగతనం చేసి, కీసర మండలం నాగారం గ్రామానికి చెందిన హేమ కనుకయ్య అనే వ్యక్తకి విక్రయించినట్లు పట్టుబడ్డ నిందుతులు తెలుపడంతో, రాగి వైర్‌ను పోలీసలు సా ్వధీనం చేసుకున్నారు. దొంగతనాలకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి, శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు సిఐ వరగంటి రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎస్సై ఆరోగ్యం, హెడ్ కానిస్టేబుల్ నెల్లి మోహన్, సదయ్య, సంపత్, కానిస్టేబుల్ వేణులతో పాటు పోలీస్ సిబ్బందిని సిఐ రవి అభినందించారు. జమ్మికుంట పోలీసులు దొంగతనాలను ఎప్పుటికప్పుడు చేదిస్తుండడం పట్ల హుజురాబాద్ ఎసిపి సిహెశ్రీచ్ శ్రీనివాస్.జీ పోలీసులు పనితీరును అభినందంచారు.

# భార్యను హతమార్చిన భర్త అరెస్ట్

**- అక్రమ సంబంధం అనుమానంతో హత్య**

**- డిఎస్పీ ఉమామహేశ్వరరావు**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మల్లాపూర్ మండలంలోని వేంపల్లి వెంకట్రావుపేట గ్రామానికి చెందిన వెలుమల సునీత (26)ను అక్రమ సంబంధం అనుమానంతో ఈ నెల 30న హత్య చేసిన ఆమె భర్త వెలుమల రమేష్‌ను అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు మెట్‌పల్లి డిఎస్పీ ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మెట్‌పల్లి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ వివరాలు వెల్లడించారు. రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన సునీతకు వేంపల్లి వెంకట్రావుపేటకు చెందిన రమేష్‌తో 2015 సంవత్స రంలో వివాహం కాగా... వారికి ఒక కూతురు (8), ఒక కుమారుడు (6) వున్నారు. రమేష్ ఉపాధి నిమిత్తం దుబాయ్ దేశం వెళుతూ ఉండగా.. సుమారు నెల రోజుల క్రితం రమేష్ దుబాయ్ నుంచి తిరిగి వచ్చాడు. అప్పటి నుండి భార్య సునీత ఎవరితోనో అక్రమ సంబంధం పెట్టుకుందని తరచూ తిట్టడం, కొట్టడం చేస్తూ ఉండేవాడు. అయిన కూడా అతనికి అనుమానం తీరకపోవడంతో.. అక్రమ సంబంధం ఉందని భార్య సునీతతో గొడవ పెట్టుకుని ఆమెను గొంతు నులిమి చంపివేశాడు. సునీత తండ్రి మందుల గంగరాజం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా.. నిందితుడు రమేష్ ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీలో తల దాచుకున్నాడనే సమాచారం మేరకు గురువారం రోజున కోరుట్ల సీఐ సురేష్ బాబు, మల్లాపూర్ ఎస్సై పబ్బ కిరణ్‌కుమార్‌లు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వద్ద పట్టుకొని విచారించగా.. తన భార్య




సునీతను గొంతు పిసికి చంపినానని నేరం ఒప్పుకోవడంతో, ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి నిందితున్ని అదుపులోనికి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్పీ తెలిపారు. హత్య కేసులో త్వరగా చేదించిన కోరుట్ల సీఐ సురేష్ బాబు, మల్లాపూర్ ఎస్సై కిరణ్‌కుమార్‌లను డిఎస్పీ ఉమామహేశ్వరరావు అభినందించారు.

## ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్స వ వేడుకలను గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి బిడి కార్మిక సంఘం నాయకులు శ్రీగాద దేవదాసు మాట్లాడుతూ కార్మికుల కష్టాలు కడతేర్చడానికి ఎఐటియుసి 105 సంవత్స రాలైనా కార్మికుల పక్షాన పోరాడుతూనే ఉంటుందని 44 చట్టాలుగా ఉన్న కార్మిక చట్టాలను మార్చిన మోడీ దేశ సంపదను ఆదాని, అంబానీలకు దారాదత్తం చేయడానికి చూస్తున్నాడని పేదవాడు ఎప్పుడు పేదవాడిగానే ఉండాలని ధనవంతులు ఎప్పుడు ధనవంతులుగా ఉండాలని మోది కార్పొరేటర్లకు సంపద మొత్తం కట్టబెడుతున్నాడని అన్నారు. బిడి కార్మికులకు పెన్షన్ కనీసం 6 వేలు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి ముక్రాం బేతి, జ్యోతి, ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు వెన్న మహేష్, కోరుకంటి శ్రీనివాస్, ఎన్ఎచ్ఎమ్ చందు, వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

భీమారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా భీమార మండల కేంద్రంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు భీమారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.

అనంతరం నాయకులు మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అని, 20 సూత్రాల కార్యక్రమం లాంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి, పేదల అభ్యున్నతికి గరీబి హటావోతో పేదరికాన్ని అసమానత్వాన్ని తగ్గించిన మహానేత అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## గుండెపోటుతో యువకుడి మృతి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన బండారి మోహన్ (20) అనే యువకుడు గురువారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. బండారి శ్రీనివాస్ లక్ష్మి దంపతుల ఒక్కగానొక్క కొడుకు గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## గూడూరులో అదుప్పు తప్పి కారు ప్రమాదం

**- ఇద్దరికి స్వల్ప గాయాలు**

కమలాపూర్, ప్రభాత వార్త:





కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో పాత జడ్‌పి హైస్కూల్ కాంపౌండ్ వాల్ ను కారు ఢీకొని ఇద్దరికి గాయాలు అయ్యాయి. ఉప్పల్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు నడుపుతున్న కారు మద్యం మత్తులో హన్మకొండ నుంచి కమలాపూర్‌కు అతివేగంతో వెళ్తుంది. బస్టాండ్ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. కారు అదుపు తప్పి స్కూల్ కాంపౌండ్ వాల్ ను ఢీకొట్టడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. అదృష్టవశాత్తూ ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి కారులో ఉన్న వ్యక్తులను బయటకు తీసి దెబ్బతిన్న గోడపై నుంచి కారును తరలించారు. అనంతరం క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న యువకుడి అరెస్టు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ తాటిపెల్లి గ్రామానికి చెందిన బెరుగెడి చరణ్ ద్విచక్ర వాహనంపై ధర్మపురి నుంచి జగిత్యాలకు అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో పొలాస వద్ద గుర్తించి యువకుడినితో పాటు అతని వద్ద 1.50 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని అదుపు లోకి తీసుకున్నట్లు పట్టణ సిఐ కృష్ణారెడ్డి తెలిపారు. గంజాయిని ధర్మపురిలో ఎవరు వద్ద నుండి రవాణా చేస్తున్నారు. ఎక్కడ నుంచి వచ్చింది అనే పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.


## JOB NOTIFICATION

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఎల్లారెడ్డిపేట,మరియు మరిమడ్ల, దమన్న పేట్, గంభీరావుపేట్ ఉద్యోగ నియమకాల కోసం ఖాళీలు కలవు

| Sl. No. | Name of the Post | Number of required | Qualification required for the post | Remuneration per month |
|---|---|---|---|---|
| 1 | PGT English | 01 | MA,BED | As per norms |
| 2 | PGT Maths | 01 | MSC, BED | As per norms |
| 3 | PGT Commerce | 01 | MCOM.BED | As per norms |
| 4 | TGT Telugu | 01 | MA BED | As per norms |
| 5 | Catering Asst. | 01 | DEGREE in catering | 19500 |
| 6 | Watchman | 02 | SSC | 15600 |
| 7 | Electrician cum plumber | 01 | TI | 15600 |
| 8 | Gardener | 01 | SSC | 15600 |
| 9 | Mess helper | 08 | SSC | 15600 |
| 10 | Staff nurse | 01 | BSC | 22750 |
| 11 | Scavenger | 01 | SSC | 15600 |
| 12 | Midday meals | 01 | Any Degree | 19500 |
| 13 | Computer Oparator | 01 | Bsc,Degree | 17500 |
| 14 | Watchman | 01 | Ssc | 15600 |

సాధన లక్ష్మి,మహాలక్ష్మి, అంబేద్కర్ సొసైటీల ద్వారా ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోగలరు. తేదీ 02-11-24 నుండి 05-11-24 వరకు దరఖాస్తులు స్వీకరించబడును

**సంప్రదించాల్సిన చిరునామా : సాధనలక్ష్మి,మహాలక్ష్మి, అంబేద్కర్ సొసైటీ ఏజెన్సీలు,**
**C/O శ్రీనివాసరెడ్డి , H.NO.5-21/1,జ్యోతి నగర్,రోడ్డు నెంబరు 06, మీసేవ దగ్గర, చంద్రంపేట,**
**రాజన్న సిరిసిల్ల జిల్లా, తెలంగాణ రాష్ట్రం.ఫోన్ నెంబర్.9502120060**

# ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను జువ్వాడి భవన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ జువ్వాడి కృష్ణారావు ఆధ్వర ్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని, భారతరత్న ఉక్కు మహిళా ఇందిరాగాంధీ దేశాన్ని నడిపించిన చరిష్మా గల వివాదాస్పద రాజకీయ నాయకులలో ఇందిరాగాంధీ అగ్రధన్యులు, ఉక్కు మహిళ భారత తొలి మహిళా 1959లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మొదలైన ఆమె ప్రస్థానం పేదరిక నిర్మూలన కోసం 20సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టి దేశ ఆర్థిక పరిస్థితిని చక్కబెట్టిన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. ఇందిరాగాంధీ ప్రజా సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించుకొని దేశ ప్రజల కోసం స్వపరిపాలన అందించిన గొప్ప నేత అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, కార్యదర్శులు మ్యాకల నర్స య్య, బన్న రాపేష్, ఎంబేరి సత్యనారాయణ, చిటిమెల్లి రంజిత్‌గుప్తా, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పన్నాల అంజిరెడ్డి, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, యూత్ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్‌రెడ్డి, దివాకర్, లక్ష్మీనారాయణ, ఎడ్ల రమేష్, రిజాయ్, అశోక్, రూపాలత, కృష్ణప్రసాద్, వేణుగోపాల్, దేవదాసు, ప్రభాకర్, సంజీవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లోరింగ్ నిర్మాణ పనుల పర్యవేక్షణ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అతిపురాతనమైన శ్రీవేంకటేశ్వం ాస్వామి దేవాలయ ఆవరణలో సీసీ ప్లోరింగ్ నిర్మాణం కోసం ఎస్డీఎఫ్ నిధుల ద్వారా రూ. 10లక్షల రూపాయలు మంజూరీ చేయించిన జువ్వాడి నర్సింగరావు అట్టి నిధులు రూ. 10లక్షలతో చేపట్టిన సీసీ ప్లోరింగ్ నిర్మాణ పనులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ గత ప్రభుత్వం 10సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధి కోసం ఎలాంటి నిధులు మంజూరీ చేయకపోగా ఇటీవల పట్టణ ప్రజల సహకారంతో విష్వక్సేన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టడం జరిగిందని, గత పాలకులు అభివృద్ధి చేశామని చెప్పుకోవడమే తప్పా ఎలాంటి అభివృద్ధి ఆలయం నేర్చుకోలేదని అంతేకాకుండా త్వరలోనే తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ప్రజల వినయోగంలోకి తీసుకొస్తామని తెలిపారు. కళ్యాణ మండల అభివృద్ధి రూ. 60లక్షల నిధులు మంజూరీ కాపడ్డాయని త్వరలోనే టెండర్ ప్రక్రియ ద్వారా పనులు ప్రారంభించి ఏడాది తిరిగే లోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల సత్యనారాయణ, ఎంబేరి సత్యనారాయణ, ప్రభాకర్, అజయ్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లిలో మాజీ ప్రధాని ఇంధిరా గాంధీ వర్ధంతి

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండల కా ంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని ఇంధిరా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆమె దేశ ప్రధానిగా చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, నాయకులు ఓరుగల శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, ఇస్లావత్ రవినాయక్, చాట్లవిజయ భాస్కర్, పురుషోత్తం అనీల్ గౌడ్, చాట్ల ప్రశాంత్, చెట్ల కిషన్, తడగొండ తిరుపతి, కట్ల శ్రీనివాస్, దీకొండ మహేంధర్, శ్యాంసుందర్ రెడ్డి, మద్దెల సుధీర్, పవన్ రెడ్డి, శ్రీరాం అంజయ్య, వంశీధర్ రావు, బొడ్డు రమేష్, లింగంపెల్లి మహేష్, గర్వంధ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్‌గా బండారి భీరయ్య

పెగడపల్లి- ప్రభాతవార్త :



బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా పెగడపల్లి మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన బండారీ బీరయ్యను నిచమిస్తున్నట్లు ఈ శాఖ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్‌కుమార్ గురువారం ఉత్తర్యులు జారీ చేశారు. ఈ సందర్బంగా బీరయ్య మాట్లాడుతూ గ్రామ గ్రామాన బీసీలను సంఘటితం చేస్తూ, బీసీల హక్కుల కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.

## రోడ్డు మర్మత్తు పనులు ప్రారంభం

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం నుండి మద్దులపల్లి వరకు వెళ్లే దారి మర్మత్తు పనులను శుక్రవారం ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అదేశానుసారం ఈ పనులను ప్రారంభించినట్లు తెలపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి చాట్లవిజయ భాస్కర్, నాయకులు ఐలేని వంశీధర్ రావు, చెట్ల కిషన్, దాసరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 3న ఎంపిక పోటీలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలోని పవర్ హౌస్ కాలనీలో గల డాక్టర్ అంబేద్కర్ యూత్ బాల్ బ్యాడ్మింటన్ గ్రౌండ్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బంగారు స్వామి, ప్రధాన కార్యదర్శి డి.దుర్గయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు హాజరు కావాలని, ఈ పోటీలలో సెలెక్ట్ అయిన వారు 08.11.2024 నుంచి 10.11.2024 వరకు హన్మకొండలోని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే అంతర్ జిల్లాలో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన వారు వైట్ యూనిఫారం, ఆధార్ కార్డు ఒరిజినల్, జిరాక్స్ కాపీలను వెంట తీసుకొని రావాలని వారు తెలిపారు.

కోరుట్ల వార్త



## ప్రారంభమైన ఇంటింటి సర్వే

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని 13వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ తిరుమల వసంతగంగాధర్ ఆధ్వర ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ స్టిక్కర్లను అతికించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ తిరుమల వసంతగంగాధర్ మాట్లాడుతూ ఈ నెల 6వ తేది నుండి ప్రారంభం కానున్న ఇంటింటి సర్వేలో భాగంగా శుక్రవారం స్టిక్కర్లు అంటి వేయడం జరుగుతుందన్నారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తిరుమల వసంతగంగాధర్, ఆర్డీఓ ఎల్.జివాకర్‌రెడ్డి, తహశీల్దార్ ఇట్యాల కిషన్, మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి, ఆర్ఐ రాజేందర్, సూపర్‌వైజర్, టీపీఎస్ ప్రవీణ్‌కుమార్, వార్డు ఆఫీసర్ జగ్గల్ల రమేష్, ఆర్పీ వనిత, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన భూమయ్యకు సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రాథమిక పాఠశాల ఎస్సారెస్పీ క్యాంప్ గడి కోరుట్ల పాఠశాలలో ఇటీవల పదవి విరమణ పొందిన ఆర్.భూమయ్యను సన్మానించారు. వారి సేవలు ఉపాధ్యాయులకు సేవలు మున్నుందు అందించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని సన్మానించారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, ఉపాధ్యాయులు పూర్ణచందర్, సురేందర్, సురేఖ, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకులను ఆదుకోవాలి

**- జిల్లా అధ్యక్షుడు సాయికృష్ణ**

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర వ్యాప్తంగా 1654మంది, జగిత్యాల జిల్లాలో 5నెలలు జీతాలు లేకుండా పనిచేస్తున్న సుమారు 60మందిని ఆదుకోవాలని జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గుర్రాల సాయికృష్ణ ప్రభుత్వాని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై 5నెలలు గడుస్తున్నా ఇంకా జీతాలు అందుకోకుండా చాలా కష్టాలు అనుభవిస్తున్న అతిథి అధ్యాపకులను ఆదుకోవాలని విన్నవించుకుంటు న్నామన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్, మేలో ఎటువంటి జీతాలు రాకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాల బలోపేతానికై విద్యార్థులను అడ్మిషన్ చేయడానికి దాదాపు ఒక నెల రోజుల వరకు ప్రతి గ్రామానికి వెళ్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలల బలోపేతానికి మా వంతు కృషి చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారి మేనిపెస్టోలో ప్రకటించిన విధంగా నెలకు రూ. 42వేలతో 12నెలల కన్సాలిడేటెడ్ పే ఇసా ్తమని హామి ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం 5నెలల వేతనాలను మంజూరీ చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటామన్నారు.

# పేదవారికి సహాయం చేయడమే దీపావళి అంటున్న అజయ్

### అనారోగ్యంతో బాధపడుతున్న 5గురు నిరుపేదలకు ఆర్థిక సహాయం

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన ఓగుల అజయ్ శ్రీకృష్ణ ఫౌండేషన్ తరపున కష్టాల్లో ఉన్న నిరుపేద చిన్నారులకు పెద్దలకు గల్ఫ్ బాధితులకు సహాయం చేస్తూ అండగా నిలబడుతు న్నారు. వివరాల్లోకి వెళితే ఒకే రోజున 5గురు నిరుపేదలకు సహాయం చేసి ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటూ ఆపద్బాంధవుడిగా మారారు. ఒడ్డేలింగాపూర్ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు ఓమన్‌లో చనిపోయి డెడ్‌బాడీ తెప్పించలేక కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతూ సహాయం కోసం ఎదురుచూస్తున్న వారి వివరాలు తెలుసుకొని ఆన్‌లైన్ ద్వారా పదివేల రూపాయలు అలాగే వేరే ప్రాంతానికి చెందిన తోట రవీంధర్,కూతురు దీక్ష కడుపునొప్పితో బాధపడుతూ హాస్పిటల్‌లో చేరి సహాయం కోసం ఆన్‌లైన్ ద్వారా ఆర్జించగా వారికి తక్షణ సహాయంగా 15000,జగిత్యాల ప్రాంతానికి చెందిన తోడేటి నరేష్ కుమారుడు తోడేటి మిధున్‌గౌడ్ లుకేమియా క్యాన్సర్‌తో బాధపడుతూ సహాయం కోసం ఆర్జించగా తక్షణ సహాయంగా 20 వేలు,ఎండి కాలిమ్ కుమారుడు హైదరాబాద్‌లో రెయిన్ బో హాస్పిటల్‌లో అనారోగ్యంతో బాధపడుతూ సహాయం కోసం ఆర్జించగా 10 వేలు,దాసరి హిమజ శరీరంలో మల్టిపుల్ ఆర్గాన్స్ ప్రాబ్లంతో బాధపడుతూ హాస్పిటల్‌లో అడ్మిట్ కాగా ఎవరైనా సహాయం చేసే దాతల కోసం ఆర్జించగా వారికి తక్షణ సహాయంగా 10 వేలు రూపాయలు శ్రీకృష్ణ ఫౌండేషన్ తరపున అందించారు.ఒకే రోజున వివిధ ప్రాంతాలకు చెందిన బాధితులు వారు ఎక్కడ ఉంటారో ఏ ప్రాంతం వారు వారెవరు తెలియకుండా ముఖ పరిచయం లేకుండా కష్టాల్లో ఉన్నారని ఆపదలో ఉన్నారని అనారోగ్యంతో బాధపడు తున్నారని మిత్రుల ద్వారా తెలుసుకొని పెద్ద మనసుతో కష్టాల్లో ఉన్నవారికి ఆన్‌లైన్ ద్వారా 65 వేలు రూపాయల వరకు సహాయం చేసి ఆపద్బాంధవుడిగా నిలిచాడు. అజయ్ సామాన్యులతో అసమాన్యుడిగా ఉంటూ నిత్యం పేదవారికి చిన్నారులకు సహాయం చేయాలనే సంకల్పంతో గొప్ప మనసుతో తన దృష్టికి వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయం చేస్తూ అందరి చేత మన్ననలు పొందుతున్నారు.ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ సాటివారి కష్టం మన కష్టంగా భావించనప్పుడే మనం మనుషులలో ఒక్కరిగా ఉండగలమని,ప్రతి ఒక్కరూ తమకు తెలిసినా సాటివారి కష్టాలను తమ కష్టాలుగా భావిస్తే ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎవరు కూడా నిరుపేదలమని బాధపడకుండా తమకు ఎటువంటి ఆపద వచ్చిన తమ చుట్టూ ఉన్న వారంతా అండగా ఉంటారని ధైర్యంతో ఉండేలా చేయాలని అలా ప్రతి ఒక్కరు ఆలోచించిన రోజున ఎవరికి ఎటువంటి కష్టం లేకుండా సంతోషంగా ఉండగలమని తెలిపారు.దీపావళి రోజున నిరుపేదలకు సహాయం చేయడం కంటే గొప్ప ఆనందం మరొకటి లేదని తమ చేసే సహాయం ద్వారా ప్రజలలో మార్పు వచ్చి ప్రతి ఒక్కరు కూడా ఒకరికి ఒకరు సహాయం చేసుకునేలాగా మార్పు చెందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.నిరుపేదలకు అండగా నిలుస్తూ నిత్య సహాయాలు చేస్తున్న అజయ్‌ను బీర్‌పూర్ మండల ప్రజలు తుంగూర్ గ్రామ ప్రజలు యువత అభినందించారు.

# నాయి బ్రాహ్మణుల ఆత్మ గౌరవాన్ని పెంచిన ప్రధాని

**- నాయిబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పెండెం మహేంధర్ - పోస్టల్ స్టాంపు విడుదలపై జగిత్యాలలో స్వీట్ల పంపిణీ**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



దేశంలో మొట్టమొదటిసారి నాయిబ్రాహ్మణుల ఆత్మగౌరవాన్ని పెంచే విధంగా ప్రధాని నరేంద్రమోడీ కృషి చేస్తున్నారని జగిత్యాల జిల్లా నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు పెండెం మహేంధర్ కొనియాడారు.నాయిబ్రాహ్మణ కుల వృత్తిపై కేంద్ర ప్రభుత్వం పోస్టల్ స్టాంపు విడుదల చేసిన సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు పెండెం మహేంధర్ ఆధ్వర్యంలో శుక్రవారం నాయిబ్రాహ్మణులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహేంధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మా సమాజానికి ఇస్తున్న గుర్తింపుకు నిదర్శనమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నాయిబ్రహ్మణులకు సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన విధంగా తెలంగాణలోని దేవాలయ కమిటీల్లో నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని సూచించారు.నాయిబ్రాహ్మణ జాతిబిడ్డ గౌరవపడేలా విశ్వకర్మ జయంతి సందర్భంగా నాయిబ్రాహ్మణ సమాజానికి సంబంధించిన పోస్టల్ స్టాంప్ విడుదల చేసిన దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీకి,కేంద్ర ప్రభుత్వానికి జగిత్యాల జిల్లా నాయిబ్రాహ్మణ సేవా సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మద్రిపల్లి గంగరాజం,ప్రధాన కార్యదర్శి రాచమల్ల శ్రీనివాస్,సహాయ కార్యదర్శి మద్రిపల్లి సాగర్,కోశాధికారి రాచర్ల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు,ప్రముఖులు చిట్యాల కిష్టయ్య, కొమురవెల్లి భూపతి,మూడపెల్లి అంజయ్య, కొదురుపాక నారాయణ,పెండెం గంగారాం, రాచమల్లు లక్ష్మణ్,బత్తల మల్లేశం, పెండెం గంగారాం,పెండెం శేఖర్ పాల్గొన్నారు.

# సూర్య గ్లోబల్ స్కూల్లో ఘనంగా దీపావళి వేడుకలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామం తిప్పన్నపేటలో గల సూర్య గ్లోబల్ స్కూల్‌లో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి లక్ష్మీదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.చిన్నారులు ఉపాధ్యాయులు దీపాలు వెలిగించి టపాసులు పేల్చి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కరస్పాండెంట్ బోయినిపల్లి శ్రీధర్‌రావు,దీపావళి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరిస్తూ ప్రతి ఇల్లు కూడా దీపాల కాంతులతో విరుజిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు హరి చరణ్‌రావు, మౌనికరావు, రజితారావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా సంతోష్

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ సంఘం సభ్యుల సమావేశం అనంతరం నూతన కమిటీకి ఎన్నికలు నిర్వహించగా భారీ మెజార్టీతో చెవులమద్ది సంతోష్ విజయం సాధించారు.ఉపాధ్యక్షులుగా చెవులమద్ది గంగసాగర్,చీపెల్లి పోచయ్య,ప్రధాన కార్యదర్శిగా చెవులమద్ది రమేష్ ఎన్నికయ్యారు.అనంతరం నూతన అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ నమ్మకంతో నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటూ ఎల్లవేళలా సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా సంతోష్‌కు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## ఘనంగా దీపావళి పండుగ వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం దీపావళి పండుగ వేడుకల్ని ఘనంగా నిర్వహించు కున్నారు. వర్తకులు, వ్యాపారులు గురువారం రాత్రి తమ దుకాణాలలో లక్ష్మి పూజలు నిర్వహించగా శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయంలోని అన్ని ఆల యాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయం ప్రాంగణంలో గల అద్దాల మండపంలో అర్చకులు,వేద పండితులు లక్ష్మిసూక్తం,పురుష సూక్తంతో లక్ష్మి పూజలు చేశారు.సాయంత్రం వేళలో స్వామివారి ఉత్సవ మూర్తులను పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానికులు లక్ష్మి పూజలు నిర్వహించిన అనంతరం బాణసంచా పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు.

## బాస్కెట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు గర్ల్స్ హైస్కూల్ విద్యార్థి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 17 బాస్కెట్‌బాల్ పోటీలకు జగిత్యాల ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థి ఉప్పులేటి అభిలాష్ ఎంపికయ్యారు.ఈనెల 2వ తేది నుండి 4వ తేది వరకు మహబూబాద్ జిల్లా కేస సముద్రంలో జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో ఈ విద్యార్థి పాల్గొనున్నట్లు పాఠశాల పిడి రాధిక అన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామనుజం ఉపాధ్యాయ సంఘ నాయకుడు బోనగిరి దేవయ్య విద్యార్థికి ప్రోత్సాహకంగా దారి ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

## ఘనంగా దీపావళి వేడుకలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల వ్యాప్తంగా దీపావళి పర్వదినాన్ని గురు,శుక్రవారాలలో ఘనంగా జరుపుకున్నారు.దీపావళి అమావాస్య రోజున గృహాలలో కేదారేశ్వర వ్రతాలు,వ్యాపార సంస్థలలో లక్ష్మిపూజలు నిర్వహిస్తుంటారు.ఈసారి అమావాస్య రెండు రోజులు ఉందని పండితులు తెలుపడంతో రెండు రోజుల పాటు పూజలు నిర్వహించవచ్చన్న సూచనను పాటించి ప్రజలు గురు,శుక్రవారాలలో పండుగు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఇళ్ల ముంగిట ముగ్గులు వేసి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు.బంతిపూలు,మామిడి ఆకుల తోరణాలు పూలతో అలంకరించారు.సాయంత్రం వ్యాపార,వర్తక,వాణిజ్య దుకాణాల్లో ధనలక్ష్మి పూజలు పూజారుల వేదమంత్రోచ్చరణల మధ్య పూజలు నిర్వహించారు.ఇళ్లు దుకాణాల ముంగిళ్లలో దీపాలు వెలిగించి చిన్న,పెద్ద అందరూ టపాసులు పేల్చుతూ ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. గ్రామాల్లో అమ్మవారి ఇతర ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# బీసీ సమస్యల పరిష్కారానికి కమిషన్ ఛైర్మన్‌కు వినతి

మెట్‌పల్లి, ప్రభాతవార్త :
బీసీ కులాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్‌కు కోరుట్ల నియోజకవర్గ బీసీ జేఏసీ నాయకులు శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోరుట్ల బీసీ ఛైర్మన్, కన్వీనర్ పుప్పాల లింబాద్రి, తోగిటి అంజయ్యలు మాట్లాడుతూ... ఈడబ్ల్యూయస్ రిజర్వేషన్‌ల వల్ల బీసీలకు తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర అన్యాయానికి గురి అవుతున్నారని, అమలు చేయకుండా చర్యలు తీసుకోవాలని బీసీ ఉద్యోగస్తులకు ప్రమోషన్‌లలో 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, ధరల పెరుగుదలకు అనుగుణంగా విద్యార్థులకు భారీగా మెస్ ఛార్జీలు పెంచాలని అన్నారు. కాగా స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్‌లు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని, బీసీ కులవృత్తులకు 100 శాతం సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ప్రతి కుటుంబానికి 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు శికారి



గోపి, కృష్ణ, ఆకుల ప్రవీణ్, బీర్కురి విజయ్, అల్లే ప్రవీణ్, వెంకటేష్, శంకర్, రోజా తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో రహదారిపై ఆవుల బీభత్సం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:
మెట్‌పల్లి పట్టణంలో కూరగాయల మార్కెట్ రోడ్, వాసవీ ఆలయం ఎదురుగా రహదారిపై గురువారం సాయంత్రం ఆవులు పోట్లాటతో బీభత్సం సృష్టించాయి. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని మార్కెట్ దారిపై వెళ్తున్న పలువురి వాహనాలను పోట్లాడుతున్న ఆవులు తగలడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అక్కడే ఉన్న కొందరు ఆవులను విడగొట్టే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోగా.. మార్కెట్‌లో జన సంచారం ఎక్కువగా ఉండడంతో ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. మరో వాహనంపై వెళ్తున్న వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. ఆలయం ముందర పార్కింగ్ చేసి ఉన్న పలు వాహనాలకు సైతం ఆవులు తగలడంతో వాహనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. సంఘట స్థలానికి మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి చేరుకుని బాధితున్ని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. కాగా పట్టణంలో రహదారులపై ఆవులు సంచరించకుండా మున్సిపల్ అధికారులు అరికట్టాలని ప్రజలు



కోరుతున్నారు.

# నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన నిరుపేద మహిళలకు ఓ ప్రవాస భారతీయుడు రూ.50 వేలు విలువ చేసే కుట్టు మిషన్లను పంపిణీ చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు.జిల్లాలోని ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన జల్లెల కిరణ్‌కుమార్ ఖతార్ దేశంలో ఓ కంపెనీకి అసిస్టెంట్ మేనేజర్‌గా ఉన్నారు.వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా గత సంవత్సరం నుండి నిరుపేద మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి ఇప్పటి వరకు వంద మంది మహిళలకు శిక్షణ అందించారు.శిక్షణ అనంతరం నిర్వహించిన సర్టిఫికేట్ల పంపిణీ కార్యక్రమాన్ని సోషల్ మీడియా ద్వారా వీక్షించిన కిరణ్‌కుమార్ కొంత మంది నిరుపేద మహిళలకు కుట్టు మిషన్‌లను పంపిణీ చేయాలని సంకల్పించి రూ.50 వేలు విలువ చేసే 6 కుట్టు మిషన్లు తిరుపతి ఫౌండేషన్ ద్వారా కుట్టు శిక్షణ కేంద్రానికి అందించారు.కిరణ్‌కుమార్ సోదరుడ మూల శ్రీనివాస్,తిరుపతి ఫౌండేషన్ సభ్యులు మహేష్,తిరుపతి మల్లికార్జున్,రాజు తదితరుల చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా ఆవాసం అధ్యక్షులు జిడిగే పురుషోత్తం మాట్లాడుతూ కుట్టు శిక్షణ అందించి వారిని ఆర్థికంగా ఎదిగే విధంగా చూడాలనే సంకల్పంతో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించామని అన్నారు.ఉచితంగా కుట్టుమిషన్లను అందించిన కిరణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆవాస సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన డబ్బా గ్రామ యువకులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవంలో భాగంగా గురువారం మెట్‌పల్లి సబ్ డివిజన్ పరిధిలోని మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో జరిగిన మేఘ రక్తదాన శిబిరం భాగంగా ఇబ్రహీంపట్నం మండల పోలీస్ శాఖ ఎస్సై అనిల్ ప్రోత్సాహంతో డబ్బా గ్రామానికి చెందిన పది మంది యువకులు రక్తదానం చేశారు. మెట్‌పల్లి డీఎస్పీ ఉమమహేశ్వరరావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌బాబు, ఎస్సై అనిల్ యువకులను అభినందించారు. రక్తదాన చేసిన డబ్బా గ్రామానికి చెందిన యువకులు కనుక నాగరాజ్, జరుపుల నరేష్, భూక్య కళ్యాణ్, బూసరి రమేష్, జరుపుల అరుణ్, కనుకం రంజిత్, భూసరి రమేష్, నాచుపల్లి సతీస్, జరుపుల సంతోష్, జరుపుల శ్యాంసుందర్‌లు ఉన్నారు. రక్తదానం చేసిన యువకులకు బ్లడ్ డొనేషన్ పత్రాలను అందజేశారు.

# పొలాస సహస్ర లింగాల ఆలయంలో దీపార్చన వేడుకలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :





జగిత్యాల జిల్లాలోని పొలాస గ్రామంలోని సహస్ర లింగాల ఆలయంలో గురువారం రాత్రి దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.దీపావళి పర్వదినం పురస్కరించుకొని ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.రాత్రి వెయ్యి లింగాలపై దీపార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో దీపాలను వెలిగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆలయ నిర్వాహకులు నల్ల మాస గంగాధర్,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు.

# బిసి కమీషన్ ఛైర్మన్‌ను కలిసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
తెలంగాణ బిసి కమీషన్ ఛైర్మన్ నిరంజన్‌ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీమంత్రి,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.సామాజికంగా ఆర్థికంగా వెనకబాటుతనానికి గురి అవుతున్న బిసిలకు రాజ్యాంగబద్ధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్యా,ఉద్యోగ,ఆర్థిక సంక్షేమ కార్యక్రమాలలో రిజర్వేషన్ల కల్పనకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర బిసి కమీషనర్ ఛైర్మన్ వినతిపత్రం అందజేశారు.ఈ మేరకు కరీంనగర్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో బిసి కమీషన్ ఛైర్మన్ నిరంజన్‌కు ఒక వినతిపత్రాన్ని అందజేశారు.

# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## రక్తదానం.. ప్రాణదానంతో సమానం

**- డీఎస్పీ ఉమామహేశ్వరరావు**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



రక్తదానం..ప్రాణదానంతో సమానమని మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో గురువారం సబ్ డివిజన్ లెవెల్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రమాదాలు జరిగినప్పుడూ ఆపద సమయంలో రక్తదానం వల్ల ఒకరి జీవితాన్ని ఆదుకున్నవారు అవుతారని అన్నారు. అందులో భాగంగా మొత్తం 60 మంది రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ వారికి రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సీఐ సురేష్‌కుమార్, మెట్‌పల్లి ఎస్సైలు చిరంజీవి, రాజు, మల్లాపూర్ ఎస్సై కిరణ్‌కుమార్, ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్, కోరుట్ల ఎస్సై శ్రీకాంత్, కథలాపూర్ ఎస్సై నవీన్‌లతో పాటు రెడ్‌క్రాస్ సొసైటీ జగిత్యాల మంచాల కృష్ణ, సిరిసిల్ల శ్రీనివాస్, టీవీ సూర్యం, కరీంనగర సొసైటీ యంఎల్ఎన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**- మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్ క్షేత్ర స్థాయి అధికారులకు పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శుక్రవారం చేస్తున్న సర్వే పనితీరును పరిశీలించారు. ఏ విధంగా సర్వేను చేస్తున్నారో ఆ విషయాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడే అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట తహాశీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి పాఠశాలల టేబుల్ టెన్నిస్ ఎంపిక పోటీలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని క్లబ్‌లో ఉమ్మడి జిల్లాస్థాయి పాఠశాలల అండర్ 14,అండర్ 17 బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీలను డిఎస్‌పి రఘుచందర్ శుక్రవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ పుప్పాల అశోక్,రంగారావు,క్లబ్ స్పోర్ట్ సెక్రెటరీ ప్రసాదరావు,జిల్లా క్రీడల కార్యదర్శి లక్ష్మిరామ్ నాయక్,పేట అధ్యక్షులు విశ్వ ప్రసాద్,పిడిలు దయాకర్,గంగసాగర్,సాగర్‌లు పాల్గొన్నారు.

# దేశానికి ప్రధానిగా ఎనలేని సేవలు చేసిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ

**- తంగళ్ళపల్లిలో ఇందిరా గాంధీ వర్ధంతి**
**- ఘనంగా నివాళి అర్పించిన కాంగ్రెస్ నేతలు**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

దేశానికి ప్రధానిగా ఎనలేని సేవలు చేసిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ అన్నారు. భారత తొలి మహిళా ప్రధాని, భారత రత్న ఇందిరా గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ తంగళ్ళపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న కాలంలో భరతమాత సమైక్యత కోసం రక్తార్పనం చేసిన ధీరవనితని, విప్లవాత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన దార్శనికురాలని, ఆమె ఆదర్శ నాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ముందుక వెళ్లామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ, ఎఎంసి వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్, డైరెక్టర్లు కల్లెపల్లి తిరుపతి రెడ్డి, పొన్నాల పరశురాం, గుగ్గిళ్ల రాములు, ఎట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సత్యనారాయణ రెడ్డి, పొన్నం లక్ష్మణ్ గౌడ్, మాజీ ఎంపిటిసి బైరినేని రాము, మండల పార్టీ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, పద్మశాలి అధ్యక్షులు రాపెల్లి ఆనందం,



మైనారిటీ అధ్యక్షులు ఇక్బాల్, పార్టీ నాయకులు చుక్క శేఖర్, బాలసాని శ్రీను, మిరాల శ్రీను, సుద్దాల కరుణాకర్, ఎండి.బాబు అలీ, మండల యూత్ అధ్యక్షులు ఎగుర్ల ప్రశాంత్, పయ్యావుల శ్రీను, చిలుక శ్రీను, ఇమామ్, కిషన్, సలీం, అమీద్ తదితరులున్నారు.

# వృద్ధాశ్రమంలో అడ్వెంట్ ఓవర్సీస్ కంపెనీ నూతన వస్త్రాలు వితరణ

**- వృద్ధులకు భోజనం ఏర్పాటు**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.




అడ్వెంట్ ఓవర్సీస్ కంపెనీ హైదరాబాద్ వారి మొదటి వార్షికోత్సవం సందర్భంగా కంపెనీ ప్రతినిధులు తంగళ్ళపల్లి మండలం మండేపల్లి ప్రభుత్వ వృయో వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు శుక్రవారం నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ విదేశాల్లో చదువుకోవాలనుకునే యువతకు అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందించి, అండగా ఉండటానికి అడ్వెంట్ ఓవర్సీస్ కంపెనీ ముందుంటుందని పేర్కొన్నారు. దీపావళి పండగ సందర్భంగా నూతన వస్త్రాలను అందజేయడం పట్ల అడ్వెంట్ ఓవర్సీస్ కంపెనీ ప్రతినిధులకు వృద్ధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్ కె.రాజిరెడ్డి, అరవింద్, బిఆర్ఎస్ సీనియర్ నేత బుస్స లింగం, కృష్ణా రెడ్డి, కల్యాణ్, రాకేష్, కృష్ణ బాబు తదితరులున్నారు.

# దూదేకుల స్థితిగతులపై బిసి కమీషన్ కు వినతి పత్రం అందజేసిన శుక్రుద్దీన్

జమ్మికుంట, ప్రభాత వార్త:




కరీంనగర్ కలెక్టరేట్ లో బిసి కమీషన్ చైర్మన్ జి. నిరంజన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆల్ బిసి మైనార్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ శుక్రుద్దీన్ దూదేకుల కులస్తుల స్థితిగతుల పైన బిసి కమీషన్ చైర్మన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దూదేకులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, బిసి – బి నుండి బిసి – ఈ లోకి మార్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ బిసి మైనార్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకుష్, కోశాధికారి అబ్దుల్ బషీర్, వైస్ ప్రెసిడెంట్ ఖజామీయా, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ రహీం, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల శ్రీదుర్గా సేవా సమితి తారకరామానగర్ ఆధ్వర్యంలో రూరల్ ఎస్సై సదకర్‌కు అమ్మవారి ప్రతిమ అందజేత

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :




జగిత్యాల మండలం రూరల్ తారకరామానగర్‌లో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీదుర్గా మాతా శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా దీపావళికి ప్రతి ఇంట కొలిచే లోకమాత జగత్ జనని అమ్మలగన్న అమ్మ శ్రీదుర్గామాత ప్రతిమను జగిత్యాల రూరల్ ఎస్సై సదకర్‌కు శ్రీదుర్గాసేవా సమితి సభ్యులు ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. అనంతరం ఎస్సై సదకర్ మాట్లాడుతూ ఈ పుణ్య దిననా అమ్మ మా ఇంటికి వచ్చింది. చాలా సంతోషంగా ఉంది అన్నారు. ప్రజలు తమను చాలా సన్నిహితంగా తమ కుటుంబ సభ్యులుగా చూసుకోవడం తమకు ఆనందంగా ఉంది అని చెప్పుకొచ్చారు.

# ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని వర్ధంతి వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలో గురువారం దేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ... దేశానికి మొట్టమొదటి మహిళా ఇందిరా గాంధీ గరీబ్ హటావో... పేరుతో బడుగు, బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి, విండో డైరెక్టర్ గూటం సమ్మిరెడ్డి, చిన్నాల ఐలయ్య, శ్రీపతి రెడ్డి, ప్రశాంత్ పటేల్, నాగిడి రాంరెడ్డి, వడ్డే కుమార్, జగన్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.




# సిద్ధార్థ ఇంగ్లీష్ పాఠశాల విద్యార్థినీలు రాష్ట్ర స్థాయి పోటిలకు ఎంపిక

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ పాఠశాల విద్యార్థి మహబుబనగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడ పోటిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ 17 కబడ్డి బాలిక విభాగంలో కే సేహ్నా, బి శ్రీనిధి ఎంపిక పట్ల పాఠశాల కరస్పాండెంట్ నాగుల సంతోష్ అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటిలో విజయం సాధించి జిల్లాకు పేరు తీసుకరావలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మార్టిన్, పిఈటి మధన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానాయకుడు కేసిఆర్

**-బిఆర్ఎస్ టౌన్ యుత్ నాయకుడు మనోజ్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలంగాణ ప్రజల నాయకుడు ప్రజానాయకుడు కేసిఆర్ అని బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మనోజ్ అన్నారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో మనోజ్ మాట్లాడుతూ కేసిఆర్‌పై కాంగ్రెస్ నాయకులు అనుచిత వాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. తెలంగాణ ప్రజల సమస్యలు పట్టించుకోకుండా బిఆర్ఎస్ నాయకులుపై అభివృద్ధిపై అనుచిత వాఖ్యలు చేయడంతో కాల గడుపుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెలో ఉంటాడని అన్నారు. ముసి ప్రక్షళనకు ప్రభుత్వంకు డబ్బులు ఉంటాయి రైతులకు రైతు బందు ఇవ్వడంలో ఖజన లేదని రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్‌పై అనుచిత వాఖ్యలు చేస్తే ఊరోకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంగ మధుకర్, విష్ణు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహాలను తరలించేందుకు రెండు వాహనాలను అందుబాటులోకి తేవాలి

**- ట్విట్టర్ ద్వారా విజ్ఞప్తి చేసిన డిహెచ్‌పిఎస్ నాయకులు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



అతి పెద్ద పారిశ్రామిక ప్రాంతం గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పార్థివ దేహాలను ఉచితంగా తరలించేందుకు రెండు వాహనాలను అందుబాటులోకి తీసుకు రావాలని సిఎం, ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, రామగుండం ఎమ్మెల్యేలను ట్విట్టర్ ద్వారా కోరినట్లు డిహెచ్‌పిఎస్ నాయకులు మద్దెల దినేష్, ఎర్రల రాజయ్య తెలిపారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి పేరుకే పెద్ద ఆసుపత్రి అని, కనీసం పార్థివ దేహాలను తరలించేందుకు కూడా వాహనాలు లేకపోవడం విడ్డూరంగా ఉందని, దీంతో ప్రమాదవశాత్తు ఆసుపత్రిలో చనిపోయిన వారి మృతదేహాలను వారి స్వస్థలాలకు, వారిండ్లకు తరలించేందుకు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని పార్థివ దేహాలను తరలించేందుకు రెండు వాహనాలను అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు.

# కుల గణనపై పల్లెల్లో ఉత్కంఠ

**- జీపీ రిజర్వేషన్ల మార్పుపై చర్చ**

**- ఊరూరా ఊపందుకున్న రచ్చబండ ముచ్చట్లు**

**- కుల గణన, చర్చలపై ఆశావాహుల నజర్**

**కొనరావుపేట, ప్రభాతవార్త:** కుల గణనతో ముడిపడి ఉన్న జిపి రిజర్వేషన్ల మార్పుపై పల్లెల్లో ఉత్కంఠ నెలకొంది. నవంబర్ 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్న (సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే) కుల గణనతో జిపిల రిజర్వేషన్లలో మార్పులు జరగడం అనివార్యమే. కాని కుల గణన వల్ల ఏ గ్రామంలో ఏ జిపి, ఏ రిజర్వేషన్ అవుతుందనే అంశంపై కొనరావుపేట మండలంలోని ఊరూర రచ్చబండ ముచ్చట్లు ఊపందుకున్నాయి. సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే (కుల గణన) చేపడుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన నాటి నుంచి నేటి వరకు పల్లె పల్లెన ఆసక్తికరమైన చర్చ కొనసాగుతోంది. కొనరావుపేట మండలంలో 28 గ్రామ పంచాయతీలుండగా, 2011 జనాభా లెక్కల ప్రకారం 40,857 మంది మండల జనాభా ఉంది. ఇందులో పురుషులు 19,873 మంది ఉండగా, 20,984 మంది మహిళలున్నారు. ప్రస్తుత జనాభాను గమనిస్తే మండలంలో మహిళల సంఖ్యే అధికంగా ఉంది. ఈ జనాభా 2011 లెక్కల ప్రకారం ఉండగా, ఇవే లెక్కలను పరిగణలోకి తీసుకొని కుల గణన చేపడుతారా లేక 2024 సంవత్సరాన్ని ప్రామాణికంగా తీసుకొని కుల గణన చేపడుతారా అనే అంశంపై ప్రభుత్వం నుంచి స్పష్టత లేకపోగా, ప్రజల్లో పలు రకాల చర్చ కొనసాగుతోంది. 13 ఏళ్ల క్రితం జనాభా లెక్కలు చేపట్టిన ప్రభుత్వం నాటి నుంచి నేటి వరకు అవే లెక్కలను ప్రామాణికంగా తీసుకొని ఇప్పటి వరకు ఎంపీ, ఎమ్మెల్యే, స్థానిక సంస్థల రిజర్వేషన్లను ప్రకటిస్తూ ప్రభుత్వం అమలు చేసింది. కానీ ప్రస్తుతం చేపట్టే సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేవల్ల గతంలో కన్నా కుల గణనలోనూ, జనాభా పెరుగుదలలోనూ పెను మార్పులు కనిపించే అవకాశాలు ఉన్నాయి. 13 ఏళ్ల కిందట జరిగిన జనాభా లెక్కలకు, నేడు చేపట్టే సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో తేలే జనాభా లెక్కల్లో భారీ వ్యత్యాసం ఉండే అవకాశాలు ఉన్నాయి. అయితే మండలంలోని 28 గ్రామాల్లో 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్టీలు, ఎస్సీలు, ఓసి, బిసి కులాల వారిగా ఇప్పటికే కుల గణన లెక్కలను తీసి ప్రభుత్వానికి నివేదించారు. ఈ జనాభా లెక్కల ప్రకారం ఏ గ్రామంలో ఏ కులం కుటుంబాలు ఎన్ని ఉన్నాయి. ఎంత మంది ఉన్నారనే సమాచారం ప్రభుత్వానికి ఇప్పటికే చేరింది. అయితే ప్రస్తుతం నిర్వహించే సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కుల గణన వల్ల కులాల కుటుంబ సభ్యులు, జనాబా పెరుగుతుందనే విషయం సుస్పష్టం. ఏఓలు, విఏఓలు,



ఆయాశాఖల ఉద్యోగులు, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నట్లు తెలుస్తుంది. 15 రోజులు ఇంటింటి సర్వే నిర్వహించనుండగా, మరో 15 రోజులు సర్వే పూర్తి చేసిన డేటాను కంప్యూటర్‌లో ఎంటర్ చేయడానికి సమయం తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులు దిశా నిర్దేశం చేసిన విషయం తెలిసిందే.

**కులగణనతో మారనున్న రిజర్వేషన్లు**

**- కొనరావుపేట మండలంలో ఎన్యూమరేటర్లు వీరే..**

మండలంలో 113 మంది ఎన్యూమరేటర్లను నియమాకం చేయడానికి జాబితాను సిద్ధం చేసి మండల పరిషత్ అధికారులు జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందించారు. అయితే ఈ నెల 6వ తేదీ నుంచి జరిగే కుల గణన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను చేపట్టడానికి గ్రామ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ, ప్రభుత్వం సమగ్ర కుటుంబం ఇంటింటి సర్వే చేపట్టం వల్ల ప్రస్తుతం అమలులో ఉన్న రిజర్వేషన్లు నూటికి నూరు శాతం మార్పు జరగడం ఖాయమే. కానీ ఏ జిపి ఏం రిజర్వేషన్ అవుతుందో... కుల గణన తర్వాత ప్రస్ఫుటం అయ్యే అవకాశాలు లేకపోలేదు. ఇదే అంశంపై ఏ ఊళ్లో ఏ చోట నలుగురు కలిసిన మన జీపి ఏ రిజేర్వషన్ అవుతదో, ఏ కులానికి కలిసి వస్తదోననే చర్చే ముమ్మరంగా సాగుతోంది. స్థానిక సంస్థల్లో పోటీలో నిలిచే ఆశావాహులు కుల గణనపై నజర్ పెట్టి ఏ ఊరు ఏ రిజర్వేషన్ అవుతుందనే అంశంపై ఆరా తీసే పనిలో నిమగ్నమయ్యారు. పల్లెల్లో ఉదయం, రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లలో పలు చోట్ల కూర్చుండే జనం త్వరలో ఆరంభమయ్యే సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే, జిపి కోరగా సాగుతున్నాయి.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సర్వం సిద్ధం

**- 50 డివిజన్లలో 65,847 ఇండ్లు - 446 ఎన్యూమరేషన్ బ్లాక్‌లు**

**- పర్యవేక్షించేందుకు 51 మంది సూపర్ వైజర్లు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) నిర్వహణకు రామగుండం నగర పాలక సంస్థ అన్ని ఏర్పాట్లు చేసింది. నగర పాలక సంస్థ పరిధిలోని 50డివిజన్‌లలో మొత్తం 65,847 ఇండ్లు ఉన్నాయి. వీటిని 150 నుంచి 175 వరకు ఉన్న ఇళ్లకు ఒక బ్లాక్ చొప్పున 446 ఎన్యూమరేషన్ బ్లాక్‌లుగా విభజించి ఒక్కొక్క బ్లాక్‌కు ఒక్కొక్క ఎన్యూమరేటర్‌కు సర్వే విధులు కేటాయించారు. సర్వే నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి 51 మంది సూపర్ వైజర్లకు బాధ్యతలు అప్పగించారు. ఎన్యూమరేటర్లకు, సూపర్ వైజర్లకు శుక్రవారం సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో శిక్షణ ఇచ్చారు. సర్వే సామాగ్రి కూడా ఎన్యూమరేటర్‌లకు అందజేశారు. ఈ నెల 6వ తేదీ నుంచి సర్వే ప్రారంభం కానున్న నేపథ్యంలో శుక్రవారం నుండే ఎన్యూమరేటర్ సిబ్బంది హౌస్ లిస్టింగ్ ప్రారంభించారు. హౌస్ లిస్టింగ్‌లో భాగంగా సర్వే ప్రారంభానికి ముందే ఇంటింటికి వెళ్లి సర్వే ఉద్దేశ్యాన్ని ఇంటి



యాజమాని, కుటుంబ సభ్యులకు వివరిస్తున్నారు. సర్వే సిబ్బంది షెడ్యూల్ వివరిస్తూ ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, పట్టా పాస్ పుస్తకం కాపీలు దగ్గర ఉంచుకోవాలని సూచిస్తున్నారు. సందర్శించిన ఇంటికి ప్రభుత్వం పంపిణీ చేసిన స్టిక్కర్ అంటిస్తున్నారు.

# పేదల సంక్షేమమే ధ్యేయంగా ఏఐటియుసి పనిచేస్తుంది

**ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖరం**

**జగిత్యాలలో ఘనంగా ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** కార్మిక రాజ్య స్థాపనకు అందరూ సిద్ధం కావాలని ఏఐటియుసి జగిత్యాల జిల్లా,ప్రధాన కార్యదర్శి ఎండి ముఖరం పిలుపునిచ్చారు.దేశవ్యాప్తంగా ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంగడి బజార్‌లో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ముఖరం జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముఖరం మాట్లాడుతూ 1920,అక్టోబర్ 31న ఆవిర్భవించిన ఏఐటియుసి నాటి నుండి నేటి వరకు కార్మిక హక్కులు,సంక్షేమం కోసమే పనిచేస్తుందన్నారు.పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం కుదించడం కోడ్స్‌గా మార్చడం ద్వారా కార్మికులకు ద్రోహం చేయడమేనని ఆయన ఆరోపించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు ఇవ్వకుండా,సుప్రీంకోర్టు తీర్పును సైతం అమలు చేయడం లేదని మండిపడ్డారు.అరకొర వేతనంతో పనిచేస్తున్న కార్మికులు ఉన్నారంటే ప్రభుత్వాలు ఎవరికి కోసం పనిచేస్తున్నాయో కార్మికవర్గం ఆలోచన చేయాలన్నారు.బుర్జువా,భూస్వామ్య,పెట్టుబడి వర్గాల నుండి విముక్తి పొందాలంటే కార్మిక రాజ్య స్థాపనకు సిద్ధం కావాలని ముఖరం




పునరుద్ఘాటించారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను 29 కార్మిక చట్టాలను 4 కోడ్లుగా విభజించి బిజెపి ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకునే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తూ అందుకోసం రాబోయే కాలంలో కార్మిక వర్గం ఐక్యతతో పెద్ద ఎత్తున హక్కుల సాధన కోసం మరిన్ని పోరాటాలు చేయాలని ముఖరం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు వెన్న మహేష్,వొడ్నాల చందు,రమేష్,శ్రీగాధ దేవదాస్,కిరణ్,ఎండి అతిక్,షంషీర్,బేతి జ్యోతి కొరకంటి శ్రీనివాస్,చిన్నయ్య,ప్రజాసంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## హౌస్ లిస్టింగ్ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - పలు మండలాల్లో ఆకస్మికంగా తనిఖీ**



**వేములవాడ, ప్రభాతవార్త:** హౌస్ లిస్టింగ్ సర్వే పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) జిల్లా వ్యాప్తంగా శుక్రవారం మొదలు కాగా, బోయినపల్లి మండల కేంద్రంలోని 11వ వార్డు, వేములవాడ అర్బన్ మండలం మారుపాక, వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపల్లిలో చేపట్టిన సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్యూమరేటర్ బ్లాక్‌లోని ఐదు ఇండ్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. సర్వే కొనసాగుతున్న విధానంపై అధికారులను ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో భాగంగా 01.11.2024 నుంచి 03.11.2024 వరకు హౌస్ లిస్టింగ్ సేకరిస్తారని వివరించారు. ఇక్కడ ఎంపిడిఓలు జయశీల, రాజీవ్ మల్హోత్ర, ఎంపిఓ శ్రీధర్ తదితరులున్నారు.

## రిజర్వేషన్ల పెంపుపై.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

**- ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్లు 42శాతానికి పెంచి, అమలు చేసే చిత్తుశుద్ధిలేదని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. శుక్రవారం కరీంనగర్ బిసి కమీషన్ నిర్వహించిన సమావేశానికి హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, కోరుట్ల బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులతో కలిసి హజరైన కౌశిక్ అనంతరం, విలేకరులతో మాట్లాడుతూ బిసి కులగణనను ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకోవడానికి చూస్తుందని, బీసీల రిజర్వేషన్ల పెంపుపై వారికి చిత్తశుద్ధి లేదన్నారు. ఈ సమావేశానికి అధికార కాంగ్రెస్ పార్టీ నుండి కానీ, బిజెపి నుండి కానీ, ఎమ్మెల్యే, ఎంపి ఎవరు సమావేశానికి హజరుకాకపోవడంలో ఆంతర్యం ఎమిటని కౌశిక్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ సర్కారు హైకోర్టు నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్ర బిసి కమీషన్ పబ్లిక్ హియరింగ్‌పై బిఆర్‌ఎస్ పార్టీ అభిప్రాయాన్ని, బీసీలకు న్యాయం జరిగే విధంగా తమ అభిప్రాయాలు వెల్లడించినట్లు తెలిపారు. ప్రస్తుతం పద్దతులను చట్టప్రకారం చెల్లుబాటు కానివిగా ఉన్నాయని, కులగణనలో శాస్త్రీయత ఉండి, బీసీల సంక్షేమం కోసం ప్రత్యేక డెడికేటెడ్ బిసి కమీషన్‌లను ఏర్పాటు చేయలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. తెలంగాణ ప్రభుత్వ వైఖరి బిసిలకు మేలు జరిగేవిధంగా లేదని, రాష్ట్ర ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ల హామీలతో బలహీన వర్గాలను మోసం చేస్తుందని ఆయన అన్నారు. గురువారం రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన నిర్ణయాలకు రాష్ట్ర ప్రభుత్వ నియమాలు విరుద్దంగా ఉన్నాయన్నారు. బిసిల సంక్షేమానికి బడ్జెట్‌లో లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ ఎందుకు పెట్టలేదని కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు. గతంలో బిఆర్‌ఎస్ పార్టీ కట్టుబడి ఉందని, బలహీన వర్గాల కోసం బిసి గురుకులాలు, బిసి బంధు వంటి పథకాల ద్వారా వారికి అండగా నిలిచినట్లు కౌశిక్‌రెడ్డి అన్నారు. ఈ విలేకరుల సమావేశానికి కరీంనగర్ మేయర్ సునీల్‌రావు, డిప్యూటి మేయర్ చల్లా స్వరూప రాణి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్‌లతో పాటు పలువురు బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పెద్దపల్లిలో బిసి కులాల సంఘాలతో రౌండ్ టేబుల్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన నిర్ణయం మేరకు నేడు పెద్దపల్లిలోని ఆర్‌కె గార్డెన్‌లో బిసి కుల గణన పట్ల అవగాహన కల్పించడానికి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని సమావేశానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ఠాకూర్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ హాజరవుతున్నారని, పెద్దపల్లి జిల్లాలోని బిసి కులాలకు సంబంధించిన నాయకులు అందరూ హాజరై తమ సలహాలు, సూచనలు ఇవ్వాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పేర్కొంది.

# నవంబర్ 6లోపు ప్రతి పట్టభద్రుడు విధిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

**- అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**కరీంనగర్, ప్రభాత వార్త:** రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను ఎమ్మెల్సీగా ఆశీర్వదించి గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి వెల్లడించారు. ఈ సంబర్భంగాఆయన మాట్లాడుతూ ఉమ్మడి నాలుగు జిల్లాల వ్యాప్తంగా నిరుద్యోగలకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా నిరుద్యోగుల్లో నైపుణ్యాలను పెంపొందించి వారు సులువుగా ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా అందులో శిక్షణ ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు.ప్రభుత్వ పాఠశాల్లో మౌలిక వసతుల కల్పన, నిరుద్యోగలకు జాబ్ క్యాలెండర్, ప్రతి ఏడాది ప్రభుత్వం ఉద్యోగ నోటీఫికేన్స్లు ఇచ్చేలా కృషి చేస్తాన్నారు. కోటీ పరీక్షలకు స్దిపడే అభ్యర్థులు గ్రంథాలయాలకు వెళ్లి అందరూ చదువుకోలేరు కాబట్టి వారి సౌకర్యార్థం ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ యాప్‌లో దేశంలోని అన్ని




పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే స్టడీ మెటీరియల్స్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# అన్నదాతలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- కేబినెట్ ఆమోదంతో సన్న వడ్లకు 500 బోనస్**

**- హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు**

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** అన్నదాతలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, ఎన్నికల సమయంలో వరంగల్ లో ఏర్పాటు చేసిన రైతులకు డిక్లరేషన్ లో ప్రకటించిన నాటి నుండి ఇప్పుడు ప్రకటించిన బోనస్ వరకు రైతులకు ఉపయోగపడే పనులు చేశామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ మీటింగ్ లో సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడం హర్షదాయకమని, ఇది రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మా ప్రభుత్వంలో మిల్లర్లతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అల్లార్ట్మెంట్ జరుగుతుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోలు ప్రారంభిస్తున్నామని అన్నారు. సన్న వడ్లు పెట్టమని ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లు పండించిన ప్రతి రైతు ఖాతాలో క్వింటాళ్ కు రూ. 500 చొప్పున జమ చేస్తుందని, దీన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఇప్పటికే గ్రామాలలో ఐకెపి సెంటర్లు ప్రారంభించామని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, మరో రెండో రోజుల్లో పూర్తిస్థాయిలో కొనుగోళ్ళు ప్రారంభం అవుతాయని అన్నారు. రైతు పండించిన చివరి గింజ వరకు తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మరో వైపు 500 బోనస్ క్యాబినెట్ ఆమోదంతో ప్రతిపక్షాలకు ఏం చేయాలో అర్థంకాక అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. అలాగే కల్లాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, టార్పలిన్ కవర్లు, బార్దన్ సకాలంలో రైతులకు అందించాలని కోరారు.



# రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- మల్కపేట, లచ్చపేట ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్**





**కొనరావుపేట, ప్రభాతవార్త:** రైతులకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కొనరావుపేట మండలం ధర్మారంలో గల మల్కపేట రిజర్వాయర్ ప్యాకేజీ 9 పంప్ హౌస్, ప్రాజెక్ట్ కంట్రోల్ రూం, బండ్ 6లను, గోవిందరావుపేటలోని లచ్చపేట ప్రాజెక్ట్‌ను ఈఎన్‌సి అనిల్, చీఫ్ ఇంజనీర్ సుధాకర్, ఇరిగేషన్ ఈఈ అమరేందర్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్ట్ మిగులు పనులను వెంటనే ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి 90శాతం పనులు పూర్తయి 10శాతం అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్ట్‌ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. 20 కోట్లు వెచ్చించి త్వరలోనే పనులు పూర్తి చేసి రైతులకు 30వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని అన్నారు. నియోజక వర్గంలోని రైతులకు లక్ష ఎకరాలకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. 2005లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి 1737 కోట్లు కేటాయించి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ప్రారంభించారని గుర్తు చేశారు. 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్ట్‌లు తప్ప గత ప్రభుత్వం కొత్తగా ప్రారంభించి పూర్తి చేసిందేమీ లేదని అన్నారు. సిరిసిల్ల నియోజక వర్గం గంభీరావుపేట మండలం నర్మాలలోని ఎగువ మానేరు నింపేందుకు సింగ సముద్రం వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసి గ్రావిటీ ద్వారా మల్కపేట రిజర్వాయర్ నుంచి నీటిని తరలిస్తామని అన్నారు. కలికోట సూరమ్మ చెరువు ద్వారా 43వేల ఎకరాలక సాగునీరు అందించేందుకు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. గోవిందరావుపేటలో గల లచ్చపేట ప్రాజెక్ట్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈఈలు కిషోర్, వినోద్, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, ఫ్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శి తాళ్ళపల్లి ప్రభాకర్, గొట్టే రుక్మిణి, నాయకులు పల్లె రవీందర్ రెడ్డి, వెంగలి వెంకన్న, రాస రవీందర్ రెడ్డి, మనుక సత్యం, భూమేష్,పెంతల శ్రీనివాస్, కుంట శ్రీనివాస్ తదితరులున్నారు.

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల (నవంబర్ 1-30వ తేది) వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీస్ అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు,సభలు,సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీస్ వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్నివర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.








# ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**బోయినిపల్లి, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం బోయినిపల్లి మండల కేంద్రంలోని 11వ వార్డు చేపట్టిన ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వేలో భాగంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధీ, రాజకీయ, కుల సర్వే శుక్రవారం నుండి ఈనెల 3వ తేది వరకు హౌస్ లిస్టింగ్ సేకరిస్తారని వివరించారు. సర్వేలో ఎటువంటి లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో భీమ జయశీల, రాజీవ్ మల్హోత్రా, ఎంపివో శ్రీధర్, సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రజనీ ప్రియదర్శినికి అత్యుత్తమ సేవా పురస్కారం

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** స్త్రీ వైద్య విభాగంలో తెలంగాణా రాష్ట్ర ఐఎంఎ శాఖకు అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను అత్యున్నత సేవా పురస్కారాన్ని హైదరాబాద్‌లో తెలంగాణా ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షుడు డా.కాళజ ప్రసాద్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా డా. రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ ఐఎంఎ చేపట్టిన వివిధ సేవా కార్యక్రమాలు, ఉచిత వైద్య విబిరాలు,చేపట్టిన అన్ని కార్యక్రమాలలో తాను ఎంతో ఉత్సాహమంగా పాల్గొని సూచనలు, సలహాల ద్వారా ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి తన వంతు సహకారం ఎంతో ఉందన్నారు. ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, దీని ద్వారా తన బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. అ అవార్డు సాధించిన సంబర్భంగా తెలంగాణా ఐఎంఎ కాబోయే నూతన అధ్యక్షుడు డా. పి. కిషన్, ఐఎంఎ కరీంనగర్ శాఖ అధ్యక్షుడు డా. ఎనమల్ల నరేష్ కుమార్, కార్యవర్శి నవీన్ కుమార్, కోశాధికారి విజయ్ కుమార్, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా. రాజ్ కుమార్, రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ ప్రొ.డా. బంగారి స్వామి శుభాకాంక్షలు తెలిపారు.



# హుజురాబాద్ డివిజన్‌లో.. అంబరాన్నంటిన దీపావళి సంబరాలు

## ఇంటింటా లక్ష్మీదేవి నోములు..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*



చెడుపై పోరాడి, విజయం సాధించిన పవిత్ర పర్వదినాన్ని దీపావళి పర్వదినంగా ప్రతియేట కార్తికమాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుప ుకుంటాం. అందులో భాగంగానే హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలోని గ్రామాగ్రామాన ప్రజలు గురు, శుక్రవారాలలో అంబరాన్నంటిన సంబరాలతో దీపావళి పండుగ జరుపుకున్నారు. గురువారం మధ్యాహ్నం తిథి నక్షత్రాల పరంగా నరక చతుర్థితో పాటు సాయంత్రం అమావాస్య తిథి ప్రారంభం కావడంతో, కొన్ని కుటుంబాలు గురువారమే మహాలక్ష్మి నోములు జరుపుకోగా, అధిక సంఖ్యాకులు శుక్రవారం సాయంత్రం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి నోములను నోముకున్నారు. గురువారం సాయంత్రం 5గంటల నుండే ప్రారంభమైన దీపావళి కాంతుల సందడి, గ్రామాగ్రామాన మొదలయింది. పట్టణాలతో పాట గ్రామాలలో ఇళ్ల ముందు పేడతో అలుకుచల్లి, సప్తవర్ణాల ముగ్గులు వేసి, సాయంత్రం వేళ ఇండ్ల ముందు వరుస క్రమంలో దీపాలు వెలుగించడంతో, భూమి, ఆకాశంలోని నక్షత్రాల్లాగా, తలతల మెరిసిపోయాయి. పిల్లలు, పెద్దలు, వృద్ధులు వయస్సుతో సంబంధం లేకుండా నూతన వస్త్రాలు ధరించి, స్వీట్లు (తీపి పదార్థాలు) ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఎక్కడ చేసిన దీప కాంతుల వెలుగులు, బాణసంచ పేలుళ్లతో ప్రజలు పండుగ శోభ మునిగితేలిపోయారు. టపాసులు కాల్చుతూ కుటుంబంతో కలిసి, సంబరాలు చేసుకున్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో లక్ష్మీదేవి నోములు



ఉన్న ప్రతి ఇంట్లో నోములు నోముకున్నారు. ఈ సారి పట్టణ కేంద్రాలతో పాటు గ్రామాలలో సైతం చిన్న చిన్న టపాసులు దుకాణాలు అధిక సంఖ్యలో ఏర్పాటు కావడంతో, ఎవరి స్థోమతకు తగ్గ వారు పెద్ద మొత్తంలో టపాసులు కొనుగోలు చేసి, ఇళ్లలో దేవుని చిత్రపటాల ముందు కాకర పుల్లలు అట్టించారు. ఆరుబయట నింగిలోకి దూసుకెళ్లే రాకెట్లు, రంగురంగులు విరజిమ్మేల చిచ్చుబుడ్లు, చెవులు దిమ్మతిరిగి ఔట్లు, పొగలు విరజిమ్మే మతాబులతో పాటు 100వాలా, 200 వాలా, 1000వాలా, 10,000 వాలా లాంటి అతి పెద్ద భీకర శబ్దాలు ఇచ్చే బాంబులను పేల్చి వీదుల్లో కోలహాలాలు సృష్టించారు. ఎక్కడ చూసిన పిల్లలు, వారితో పాటు పెద్దలు బాణాసంచా కాల్చే దృశ్యాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. హుజురాబాద్ డివిజన్‌లో ఇల్లందకుంట, వీణవంక, జమ్మికుంట లాంటి ప్రాంతాలలో కొంత మేర చిరుజల్లులు పడ్డ ప్రజలు దీపావళి సంబరాలలో మునిగితేలిపోయారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడంపై ఈ నెల 30వరకు నిషేదాజ్ఞలు

## సిపి అభిషేక్ మహంతి

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*



కరీంనగర్ జిల్లాలో సాధారణ పౌరులు, ముఖ్యంగా మహిళలు నిత్యం ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, కరీంనగర్ జిల్లా కమీషనరేట్ పరిధిలో ఎక్కడ కూడా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడంపై ఇప్పటికే అమలులో ఉన్న నిషేదాజ్ఞలను, ఈ నెల 30వ తేది వరకు పొడగించడం జరిగిందని కరీంనగర్ జిల్లా పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి, మద్యం ప్రియులు పలు చోట్ల పాల్పడుతున్న ఆగడాలపై ఇప్పటికే ఫిర్యాదులు అందాయని, ఈ నేపథ్యంలో వారిపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మద్యం సేవించి, మందుబాబులు వీదుల్లో, రోడ్లపై అసభ్యపదజాలంతో మాట్లాడుతుండడం అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా మారుతుందని, అందుకే మద్యం ప్రియుల ఆగడాలకు కళ్లెం వేయడంతో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని సిపి అభిషేక్ మహంతి తన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల నుండి వస్తున్న వినతుల పట్ల పరిస్థితులను అంచనా వేసి ఎక్కడ కూడా ప్రభావం ప్రజలపై పడకుండా, ఈ నిషేదాజ్ఞల కాలపరిమితి పొడగించడం జరిగిందన్నారు. ఐపిసి 188 హైదరాబాద్ నగర పోలీస్ చట్టం ఫసలి నిబంధనలను అనుసరించి, నిషేదాజ్ఞలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి హెచ్చరించారు.

# టిజిపిఏ పోరాట ఫలితమే మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపు

## రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన టిజిపిఏ రాష్ట్ర కమిటి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*




టిజిపిఏ పోరాట ఫలితంగానే ప్రభుత్వం కాస్మోటిక్, మెస్ చార్జీలు పెంచిందని టిజిపిఏ వ్యవస్థాపకులు మోత్కురు యాదయ్య అన్నారు. సెప్టెంబర్ 9న ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్ వేదికగా తెలంగాణలో ఉన్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, జనరల్ గురుకులాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు కాస్మోటిక్, మెస్ చార్జీలు పెంచాలని వ్యవస్థాపకులు మోతుకూరు యాదయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గురుకులాల సమస్యలను పరిష్కరించాలని, బోధన, బోధనేతర సిబ్బందిని క్రమబద్ధీకరణ చేయాలని, పార్ట్‌టైం, అవుట్ సోర్సింగ్, పెండింగ్ జీతాలు, కాంట్రాక్ట్ బిల్లులు, నిరుపేద పిల్లల కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయాలను సిఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా స్పందించి కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, టిజిపిఏ సంఘం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్(ప్రభు), రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొండ్ర లావణ్య, సభ్యులు యాకయ్య పాల్గొన్నారు.

# ఆర్ట్ నేర్పిన గురువుకి మోనాలిసా ఆర్ట్ చిత్రం గీసి బహుకరించిన శిష్యుడు ప్రభాకర్ (ప్రభు)

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో ఉన్న సాంఘిక, సంక్షేమ గురుకుల విద్యాలయంలో 1990 నుండి 1995 వరకు ఆర్ట్ టీచర్ తాండ్ర అశోక్ మొదటి శిష్యుడు జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) తన ఐదో తరగతి నుండి పదవ తరగతి వరకు మేడిపల్లి గురుకుల విద్యాలయంలో పదవ తరగతి వరకు విద్యను అభ్యసించారు. ఆ సమయంలో తనకు ఆర్ట్ పై మక్కువ ఉండడంతో తన గురువైన తాండ్ర అశోక్ గ్రహించి డ్రాయింగ్ లో ఉన్న మెళకువలను నేర్పించి అద్భుత చిత్రకారునిగా ఈ సమాజానికి అందజేసి వేలాది ఆర్ట్ పెయింటింగ్ లను వేసే నైపుణ్యాన్ని సాధించి పెట్టిన తన మొదటి గురువు తాండ్ర అశోక్ పదవి విరమణ మహోత్సవం మానకొండూర్ మండలం దేవంపల్లి సాంఘిక, సంక్షేమ గురుకుల విద్యాలయం ప్రతిభ పాఠశాల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్ టీచర్ తాండ్ర అశోక్ ను శాలువా తో సత్కరించి ప్రపంచంలో అత్యంత ఖరీదైన లియోనార్డ్ డావెన్సీ అనే చిత్రకారుడు గీసిన మోనాలిసా చిత్రాన్ని తన కుంచతో అందంగా గీసి బహుకరించి గురువుకు శాష్టాంగ నమస్కారం చేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ సాంఘిక, సంక్షేమ, గురుకుల విద్యాలయం ఇంచార్జీ ప్రిన్సిపల్ జగన్నాధం, మాజీ రిటైర్డ్ ప్రిన్సిపల్స్ నరసింహా రెడ్డి, దేవయ్య, హరి ప్రసాద్, క్రాఫ్ట్ టీచర్స్ నరసింహా చారి, లైబ్రేరియన్ సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ శేఖర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ శివ కుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# మేదరి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



వెనుకబడిన తరగతుల కులాల అభివృద్ధి, సామాజిక, రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేసేందుకు రాష్ట్ర, బిసి కమీషనర్ చైర్మన్ నేతృత్వంలో శుక్రవారం కరీంనగర్ కలెక్టర్ ఆడిటోరియంలో కరీంనగర్ జిల్లా మేదర సంఘం అధ్యక్షులు మదిర రవీందర్ అధ్యక్షతన బిసి కమీషన్ చైర్మన్ బృందం సభ్యులకు మేదరి కులం యొక్క అభిప్రాయాలను వినతి పత్రం రూపంలో కలెక్టరేట్ ఆడిటోరియం కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మదిర రవీందర్ మాట్లాడుతూ... బిసి కమీషన్ ఎదుట మన మేదరులు ఎదుర్కొంటున్న సమస్యలను సమర్ధవంతంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వలపరెడ్డి లచ్చయ్య, రాష్ట్ర సహాయక కార్యదర్శి సిలువేరు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఏకుల రాజనర్సు, పట్టణ అధ్యక్షులు ఏకుల రమేష్, వలపురెడ్డి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారుల బారిన పడవద్దు

## -- పిఏసిఎస్ డైరెక్టర్ సత్యనారాయణ రావు

*కమలాపూర్, ప్రభాత వార్త:*

రైతులు దళారుల బారిన పడవద్దని కమలాపూర్ పిఏసిఎస్ డైరెక్టర్ తక్కళ్ళపల్లి సత్యనారాయణ రావు అన్నారు. కమలాపూర్ మండలం కన్నూరు గ్రామంలో ఐకెపి సెంటర్ ను పిఏసిఎస్ డైరెక్టర్ తక్కల్లపల్లి సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు దళారుల బారిన పడవద్దని, ఐకెపి కేంద్రాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని వారు కోరారు. సెంటర్ లో రైతులకు అవసరమైన సౌకర్యాలు, మద్దతును అందించాలనే లక్ష్యంతో ఐకెపి కేంద్రం నడవాలని సూచించారు. దళారులను నమ్మి దోపిడిని నివారించవద్దని రైతులు హెచ్చరించారు. ఐకెపి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులను ప్రోత్సహించారు. అకాల వర్షాల వల్ల రైతుల పంటలు నష్టపోకుండా నివారణ చర్యలు తీసుకోవాలని ఐకెపి సిబ్బందికి సత్యనారాయణ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి సర్కార్‌తో ఆటో వాలాల బతుకులు ఆగం

**- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కారు వచ్చాక ఆటో వాలాల బతుకులు ఆగమయ్యాయని, వారు, వారి కుటుంబాలు జీవంచే పరిస్థితి లేకుండా పోయిందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నివాసంలో తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్ల యూనియన్ జెఎసి ఛలో హైదరాబాద్ మహా ధర్నా వాల్ పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆటో జీవన భృతి కల్పిస్తామని, సంవత్సరానికి 12వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కానీ అమలుకునోచుకోలేదని అన్నారు. ఉచిత బస్సుతో మాకు జీవనోపాధికరువైందని ఆటో డ్రైవర్లు ఆవేదన చెందుతున్నారని, ఆటో నడిపితేనే కుటుంబాలను పోషించుకునే పరిస్థితి ఆటో డ్రైవర్లదని, వారికి జీవన బృతి కల్పించాలని డిమాండ్ చేస్తూ 5న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా చేపట్టనున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఆటో డ్రైవర్లకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెంట రాజేష్, బిఆర్‌టియు ఆటో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నీలారపు రవి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రేణికుంట్ల సురేష్, నాయకులు సదానందం, కడార్ల శ్రీధర్, కొర్రి ఓదెలు, నామిండ్ల కుమార్, షరీఫ్, తిరుపతి, బైరి సంపత్, కొమురయ్య తదితరులున్నారు.

## ముదిరాజ్‌లకు న్యాయమైన వాటా కావాలని బిసి కమిషన్ ఛైర్మన్‌కు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

కుల గణన ద్వారా పెంచే రిజర్వేషన్లలో ముదిరాజ్‌లకు రావాల్సిన న్యాయమైన వాటాను తప్పనిసరిగా కావాలని బిసి కమిషన్ ఛైర్మన్ నిరంజన్‌కు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి, అధ్యక్షులు జిట్టవేన ప్రశాంత్ ముదిరాజ్ వినతి పత్రాన్ని అందజేసి కోరారు. కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో బిసి కమిషన్ ఛైర్మన్‌కు కుల గణనకు మద్ధతుగా జిట్టవేన ప్రశాంత్ తన రిప్రజెంటేషన్ ఇచ్చారు. ఏడు అంశాలతో కూడిన ముదిరాజ్ సమస్యలపై బిసి కమిషన్ ఛైర్మన్ ముందు వినిపించారు. ఈ కార్యక్రమంలో యైటింక్లయిన్‌కాలనీ పట్టణ అధ్యక్షుడు మేడి సదయ్య ముదిరాజ్, రామగుండం నియోజక వర్గ యూత్ ఇన్‌ఛార్జి



చిట్టవేణి వేణు ముదిరాజ్ తదితరులున్నారు.

## సింగరేణి పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎడ్యూకేషనల్ సొసైటీ సెక్రటరీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యైటింక్లయిన్‌కాలనీలోని సింగరేణి పాఠశాలను ఎడ్యూకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో సిబిఎస్ఇ విద్యకు సంబంధించిన పనుల పురోగతి, పాఠశాల భవనం పనులను పరిశీలించారు. విద్యార్థులతో, ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి, సమైక్యత, నిజాయితీ,



పర్యావరణ పరిరక్షణ, విద్యతో సర్వతో ముఖాభివృద్ధి అనే అంశాలపై అనర్గలంగా ఉపన్యాసించారు. అలాగే హిందీ బాష, వ్యాయామ విద్యా గూర్చి సమగ్రంగా వివరించారు. సిబిఎస్ఇ విద్యకు సంబంధించి నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు.పాఠశాల హెడ్ మాస్టర్ ఎన్.సుందర్ రావు తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు శ్రీనిజ ఎంపిక

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని గర్రెపల్లి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థినీ శ్రీనిజ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైందన ప్రిన్సిపల్ గిరిజ, వైస్ ప్రిన్సిపల్ మంజూల, ఉపాధ్యాయురాలు ఎర్రవెల్లి స్వప్న రావులు తెలిపారు. ఈ నెల 2వ తేదీ నుంచి ఆసిఫాబాద్‌లో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో శ్రీనిజి పాల్గొంటుందని ప్రిన్సిపల్ గిరిజ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన శ్రీనిజను ప్రిన్సిపాల్ గిరిజ, వైస్ ప్రిన్సిపాల్ మంజూల, ఉపాధ్యాయురాల్లు ఎర్రబెల్లి స్వప్న రావులు అభినందించారు.

## ముబైల్ యాప్ ద్వారా లైఫ్ సర్టిఫికేట్ల సమర్పణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

జీవన ముబైల్ యాప్ ద్వారా లైఫ్ సర్టిఫికేట్, ఫేస్ అతెంటికేషన్ విధానం ప్రవేశ పెట్టిన సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ సుప్రభాత్ టౌన్‌షిప్‌లో నివసిస్తున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు సింగరేణి రిటైర్డు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాదవ్ ఆధ్వర్యంలో జీవన్ ప్రమాణ్ లైఫ్ సర్టిఫికేట్‌లను ముబైల్ యాప్ ద్వారా సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాజనర్సు, సత్యనారాయణ, కొట్టె సత్యనారాయణ, ఎం.సత్యనారాయణ, ప్రతాప్‌సింగ్, వెంకట్ రెడ్డి, సర్జిత్ సింగ్ తదితరులున్నారు.

## చిన్నారులకు టపాకాయలు, స్వీట్ల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.




గోదావరిఖని 5వ ఇంక్లయిన్‌కాలనీలోని అమ్మ పరివార్ నిస్సహాయ పిల్లల ఆశ్రమంలోని చిన్నారులకు వెగులు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ ఛైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ తన మేన కోడలు సహస్ర చేతుల మీదుగా టపాకాయలు, స్వీట్లను శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆశ్రమంలోన ఇపిల్లలకు గోదావరిఖని గంగా నగర్ ఎస్ఆర్ఆర్ ఫైర్ వర్క్ నిర్వహకులు గంప రాజమౌళి పద్మ, వెంకటసాయి, ప్రత్యూష, హాసిని, శ్రీనిక సహకారంతో అమ్మ పరివార్ ఆశ్రమంలో టపాకాయలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వహకులు మంద నాగరాజు, కరణ్ తదితరులున్నారు.

## ఓసిపి 5 ఉద్యోగులకు అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5లో ఉద్యోగులకు గుండె సంబంధించిన వ్యాధి, బిపి, మధు మేహం, బిపి లక్షణాలు, దుష్ప్రబావాలు, నివారణ చర్యల గురించి హెల్త్ ఆఫీసర్ డాకక్టర్ కారం పద్మ అవగాహన కల్పించారు. గుండె సంబంధించి, మధు మేహం, బిపి లక్షణాలు గురించి, వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మందులు క్రమం తప్పకుండా వాడుతూ నియంత్రణలో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెనేజర్ రమేష్ బాబు, అడిషనల్ మెనేజర్ రాములు, పొనగోటి శ్రీనివాస్, యూనియన్ సెక్రటరీ ప్రభుదాస్, ఇతర అధికారులు, కార్మికులున్నారు.

# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## పదవీ విరమణ పొందిన మల్లెపల్లి బాణయ్యకు సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఓసిపి 3 కృషి భవన్‌లో సేఫ్టీ డిపార్ట్‌మెంట్‌లో పని చేసి పదవీ విరమణ పొందిన మల్లెపల్లి బానయ్యకు ఐఎన్‌టియుసి ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన శుక్రవారంఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికను అందజేసి, ఆయన సేవలను కొనియాడారు. అభినందించారు. ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితాన్ని అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఐరెడ్డి సంపత్ రెడ్డి, నాయకులు సలిగంటి రాములు, చిలుముల అవినాష్, బంగారి శ్రీనివాస్, ఉస్మాన్, శ్రీనివాస్, చేరాలు, సత్తు మోహన్ రెడ్డి తదితరులున్నారు.

## నంబులాద్రి స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని దేవునిపల్లి గ్రామ లక్ష్మినరసింహ నంబులాద్రి స్వామిని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు, స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులున్నారు.

## ఆర్జీ 2 జిఎంను కలిసిన ఎడ్యూకేషనల్ సొసైటీ సెక్రటరీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయనను శుక్రవారం జిఎం ఛాంబర్‌లో ఎడ్యూకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ కలిశారు. ఈ సందర్భంగా సమావేశమై యైటింక్లయిన్‌కాలనీలోని సింగరేణి పాఠశాలలో ఏర్పాటు చేయనున్న సిబిఎస్ఇ విద్యకు సంబంధించి పనుల పురోగతి, పాఠశాల భవనం, పనులను పురోభివృద్ధిపై చర్చించారు. పాఠశాల భవనం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను జిఎం ఆదేశించారు. జిఎం ఎడ్యూకేషన్ సెక్రటరీ శ్రీనివాస్‌ను ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఐటి మెనేజర్ నారాయణ తదితరులున్నారు.

# మాలల ఐక్యత, మహాపాదయాత్ర కరపత్రం ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త:

మాలల ఐక్యత మహా పాదయాత్ర సందర్భంగా రూపొందించిన కరపత్రాన్ని చొప్పదండి మాల మహానాడు మండలశాఖ అద్యక్షులు కునమల్ల చంద్రయ్య అద్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాలల ఐక్యత సమ్మేళన సభ కన్వీనర్ కరీంనగర్ కార్పోరేటర్ గంట శ్రీనివాస్ మాల మహానాడు జిల్లా అద్యక్షులు కాడే శంకర్‌లు ఈ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 3న కరీంనగర్ లో నిర్వహించే ఆత్మీయ ఐక్యత సమ్మేళన సభను మాల సోదరులు విజయవంతం చేయాలని కోరారు. పద్మ నాయక కళ్యాణ మండపంలో ఈ ఆత్మీయ్య ఐక్యత సమ్మేళనం నిర్వ హిస్తున్నామని చొప్పదండి మండలం నుండి మాల సోదరులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. మాల మహానాడు రాష్ట్ర అద్యక్షులు పిల్లి సుధాకర్ చెపట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఎస్.సి. ఎస్.టి.ల ఐక్యతను దెబ్బతీసి రాజ్యాదికారినికి దూరం చేయాలనే కుట్రలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ అంశాన్ని మోస్తున్నాయని అన్నారు. మాలల మహా పాదయాత్రను భద్రాచలంలో అక్టోబర్ 25న ప్రారంభించారని డిసెంబర్ 1 వరకు వెయ్యి కిలోమీటర్ల దూరాన్ని చేరుకుంటారని నవంబర్ 10న కరీంనగర్ జిల్లా కేంద్రానికి ఈ పాదయాత్ర చేరుకుంటుందని కరీంనగర్ జిల్లా పరిధిలోని 16 మండలాలలోని మాల



సోదరులు ఘన స్వాగతం పలికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, రాష్ట్ర కార్యదర్శి తాళ్ల వెంకన్న, ఉస్మానియ విశ్వ విద్యాలయవిద్యార్థి పండుగ బాణుతేజ, ఆల్ ఇండియా అంబెద్కర్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు, కో ఆర్డినేటర్ దామెర సత్యం, గిరి, ఆర్నకొండ మలమహానాడు అద్యక్షులు కాటం శంకర్, చొప్పదండి మాల మహానాడు అద్యక్షులు గొలిపెల్లి మోహన్, ఉద్యోగ సంఘం నాయకులు సంబోజి రాజేష్, ఆంజనేయులు, నరేష్, పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలలో రిజర్వేషన్లను పెంచాలి



**– ఉమ్మడి జిల్లా గౌడ సంఘం అద్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**

**చొప్పదండి ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం రిజర్వేషన్లను పెంచాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా గౌడ సంఘం అద్యక్షులు తాళ్లపల్లిశ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లో బిసి కమీషన్ చైర్మెన్ నిరంజన్‌ను కలిసి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. సమగ్రకుల గణనపై అభిప్రాయ సేకరణలో భాగంగా ఆయన పలువురు సంఘ నాయకుల ఆద్వర్యంలో వినతి పత్రం అందజేసి మాట్లాడారు. కల్లుగీతా కార్పోరేషన్‌ను వెంటనే ప్రకటించాలని గౌడ కులస్తులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. గీతా కార్మికుల కోసం పది ఎకరాలు కేటాయించి వన మహోత్సవం ద్వారా తాటి ఈతచెట్లను ప్రభుత్వం అందించి వనాన్ని పెంపు చేయాలని తాటి, ఈత నర్సరీని ఏర్పాటు చేయాలని కోరారు. మద్యం టెండర్లలో గౌడ కులస్తులకు గత ప్రభుత్వం చేసిన 10% ఉన్న రిజర్వేషన్లను మరింత పెంచాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన గీతా కార్మికులకు పెన్షన్లు అందించాలని అన్నారు. గత కొద్ది కాలంగా అగిపోయిన పెన్షన్లను కొత్తవారికి కేటాయించాలని కోరారు. గీతా కార్మికులకు మోపెడ్‌లను అందించాలని అన్నారు. ప్రతి మండల, జిల్లా కేంద్రాలలో నీరా కేఫ్‌లను ఏర్పాటు చేసి గౌడ కులస్తులకు ఉపాది అవకాశాలు పెంచాలని అన్నారు. నిరుద్యోగ యువతకు బిసి ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా రుణాలను అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి కమీషన్ సానుకులంగా స్పందించినట్లు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌తో కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు తాళ్లపల్లి హరికుమార్ గౌడ్, జిల్లా గౌడ సంఘం కోశాధికారి పొన్నం శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మాచర్ల అంజన్న గౌడ్, తాళ్లపల్లి సంపత్ గౌడ్, దూలం అంజన్న, బొమ్మఈశ్వర్ గౌడ్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, గనగోని సత్తయ్య గౌడ్, మహేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి మహేష్‌గౌడ్, మంద మార్కరాజ్ గౌడ్, పలువురు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## మత్తు పదార్ధాల బారినపడి భవిష్యత్తు పాడు చేసుకోవద్దు

-కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ ఎస్సై విజయభాస్కర్



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** మత్తు పదార్ధాల బారినపడి యువకులు భవిష్యత్తును పాలు చేసుకోవద్దని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ విజయభాస్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్ధాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన అడ్డా మిత్ర బృంద సభ్యులు ప్రమోద్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సైజ్ ఎస్సై మాట్లాడుతూ మత్తు పదార్ధాల వాడడం మూలంగా మానసీకంగా, శారీరకంగా ఆర్థికంగా సామాజికంగా ఎదురయ్యే అనార్ధాల గూర్చి వివరించారు. యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులలో పాటు ఉపాధ్యాయులు విద్యార్ధులు పాల్గొన్నారు.

## అప్పలు తీర్చలేక యువకుని ఆత్మహత్య

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అప్పులు తీర్చలేక గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన ఆవునూరి భాస్కర్ (28) యువకుడు గురువారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉపాధికై గల్ఫ్‌కు వెళ్లి అక్కడ పనిలేక ఇంటికి తిరిగి వచ్చాదని గల్ఫ్‌కు వెళ్లడానికి చేసిన అప్పులు తీర్చలేక పొలంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంభికులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గల్ఫ్‌కు చేసిన అప్పులు తీర్చలేక నిత్యం మనోవేధకు గురవుతుండేవాడని చేసిన అప్పులు తీర్చలేక ఇంటి నుండి వెళ్లిన తన భర్త పొలం వద్ద ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు భార్య కవిత పోలీస్‌లకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండల కేంద్రంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య పరిక్షలు నిర్వహించారు. స్థానిక అమరవీరుల స్థూపం ఎదుట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని పలువురికి షుగర్ టెస్టులు చేశారు. పెద్ద ఎత్తున ప్రజలు ఉచిత షుగర్ టెస్టులలో పాల్గొన్నారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ నిర్వహకులు లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, నాగరాజుగౌడ్, నరసింహరాజు, ప్రశాంత్‌లతో పాలు పలువురు పాల్గొన్నారు.



చొప్పదండి వార్త

## ఘనంగా ఇందిరాగాంధీ వర్దంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:




చొప్పదండి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్దంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అద్యక్షులు నిజానపురం చందు, జిల్లా అధికార ప్రతినిధి పెరుమండ్ల గంగయ్య గౌడ్, వార్డుకౌన్సిలర్ కొట్టె అశోక్, మాజీ పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ మునిగాల రాజేందర్, నాయకులు కడారి శంకర్, గుర్రం రమేష్‌గౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్, చీకట్ల కుమార్, మునిగాల చందు, దూస కైలాసం, మచ్చ రమేష్, పెద్ది రాజేందర్, గంగరాజు, యామ తిరుపతి, సత్తు శ్రీనివాస్, కనమల్ల రాజశేఖర్, కళ్యాణపు శ్రీనివాస్, పాలురి ప్రసాద్, రాజేందర్, ఎస్‌కె మస్తాన్, అజయ్‌బాబు, ధోని, వీర్ల స్వామి, సంతోష్, గంగారం, నల్లల అఖిల్, శ్రీకాంత్, చిల్ల శంకర్, ఐలెందర్, శ్రీనివాస్, గంగాధర్, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేడిపల్లికి భద్రత కల్పించాలి

చొప్పదండి ప్రభాతవార్త:




చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యంకు పోలీసులు మరింత భద్రత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆకుల అజయ్, చొప్పదండి నియోజక వర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సంబోజి సునిల్ అన్నారు. ఎమ్మెల్యేకు చంపుతానని బెదిరింపు కాల్స్ రావడం కాల్ చేసిన వారిపై చటరిత్య చర్య తక్షణమే తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు బెదిరింపు కాల్స్ చేసిన వ్యక్తి అఖిలెష్ రెడ్డిగా గుర్తించారని తక్షణమే అతనినిలండన్ నుండి రప్పించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నం మల్లేషం గౌడ్, జవ్వాజి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డివైఎఫ్‌వై అవిర్బావ దినోత్సవ వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:** పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బివైఎఫ్‌వై అవిర్బావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలశాఖ అద్యక్షులు అశోక్ అద్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆవిర్బావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అద్యక్షులు డి. నరేష్‌పటేల్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు పి. రాజ్‌కుమార్, నాయకులు అరవింద్, సురేష్, వెంకటేశం, సల్మాన్, సూర్యప్రకాష్, తెజ్‌దీప్, తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## రాజన్న ఆలయంలో నేటి నుంచి కార్తీక మాసం ప్రారంభం

### - 15న కార్తీక పౌర్ణమి

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో నేటి నుంచి కార్తీక మాసం వేడుకలు ప్రారంభం కానున్నాయి. నెల రోజుల పాటు జరుగనున్న వేడుకలకు ఆలయం ముస్తాబయింది. నేటి నుంచి ప్రారంభమైన కార్తీక మాసం డిసెంబర్ 1 వరకు నెల రోజుల పాటు ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. కార్తీక మాసంలో ప్రతి సోమవారం ఆలయంలో శ్రీ స్వామివారికి, అనుబంధ పరివార దేవతలకు అర్చనలు, ప్రత్యేక అభిషేకాలు, లింగార్చన నిర్వహిస్తారు. ఏకాదశి, పౌర్ణమి రోజులలో శ్రీ సత్యనారాయణ స్వామి మొదటి, రెండు పర్యాయాల వ్రతములు జరుపుతారు. 13వ తేదీ బుధవారం కార్తీక శుద్ద ద్వాదశి సందర్భంగా ఆలయంలో శ్రీ కృష్ణ తులసి కల్యాణం నిర్వహిస్తారు. 14వ తేదీ గురువారం రోజున కార్తీక శుద్ద చతుర్దశి సందర్భంగా శ్రీ అనంత పద్మనాభ స్వామివారికి పంచోపనిషత్తుల ద్వారా మహాభిషేకం, ఉదయం 10గంటల నుంచి ప్రధాన పరివార శివాలయంలో స్వామివారికి అన్న పూజ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి మహాపూజ అనంతరం పొన్న చెట్టు సేవ జరుపుతారు. 15వ తేదీ శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయం ముందు 7గంటల 30 నిమిషాలకు జ్వాలా తోరణం కార్యక్రమాన్ని జరుపుతారు. రాత్రి ఆలయంలో నిషి పూజ అనంతరం శ్రీ స్వామివారికి మహాపూజ గావిస్తారు. కార్తీక మాసం ప్రారంభం నుంచి ముగిసే వరకు ఆలయంలోని శ్రీ స్వామివారి కల్యాణ మండపంలో ప్రతి రోజూ కార్తీక పురాణ ప్రవచనాలు నిర్వహిస్తారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన ఆరుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాణాల రవీందర్ రెడ్డి పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన చిలుక హేమలతకు 60వేలు, గంధం జాన్‌కు 60వేలు, బొడ్డు దేవయ్యకు 42,500 రూపాయలు, ఎండి.జెహానాకు 39వేలు, బద్దం బాపు రెడ్డికి 30వేలు, నర్సయ్యకు 30వేలు మంజూరు కాగా, ఈ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మూడపల్లి గ్రామానికి హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి 80లక్షలు మంజూరు చేయడం కూడా జరిగిందని అన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంటి దాసు, ప్రసాద్, పుల్కం లచ్చయ్య, నారాయణ, దామోదర్ రెడ్డి, అంజిరెడ్డి, అనంత రెడ్డి తదితరులున్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



భారత దేశ తొలి మహిళా ప్రధాన మంత్రి, భారత రత్న స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి ఏకైక మహిళా ప్రధాన మంత్రిగా ఉక్కు మహిళగా ఇందిరా గాంధీ దేశానికి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. ప్రధాన మంత్రిగా ఉన్న కాలంలో భరతమాత సమైక్యత కోసం రక్తార్పణం చేసి ధీరవనిత విప్లవాత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన దార్శనికురాలు అని, ఆమె ఆదర్శాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నాగం కుమార్, నాయకులు గొట్టె ప్రభాకర్, దారం రామచంద్రం, ఇందూరి మధు, బొజ్జ మల్లేశం, చంటి ప్రసాద్, పోతరాజు రవి, శంకర్, ఈశ్వర్ తదితరులున్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలి

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని బిఆర్ఎస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభించి 15 రోజులవుతున్న కల్లాలల్లో మాత్రం కాంటాలు ప్రారంభించడం లేదని, తద్వారా రైతులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షానికి వరి ధాన్యం తడవటంతో రైతులు మరింత నష్టపోతున్నారని వాపోయారు. గత కెసిఆర్ పాలనలో రైతులకు పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. అమలు కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతను విస్మరించిందని అన్నారు. ఎద్దేడిసిన ఎవుసం... రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదన్నారు. రైతులకు టార్పాలిన్ కవర్లను ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. తక్షణమే కాంటాలను ప్రారంభించి, ధాన్యాన్ని మిల్లులకు తరలించి, రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బండపల్లిలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో రాచకొండ సత్యంకు మంజూరైన 27,500 రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్కు మల్లారెడ్డి, ఏనుగు లచ్చిరెడ్డి, కటకం మల్లేశంలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు న్యాత దాసు, ఎండి.అజీమ్, గడ్డం రాజిరెడ్డి, రాచకొండ లచ్చయ్య, గడ్డం రవీందర్ రెడ్డి, బింగి ఆనందం, కుమ్మరి స్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే రామన్నపేట గ్రామంలో కూడా సిఎంఆర్‌ఎఫ్ ఫండ్ చెక్కులను నాయకులు పంపిణీ చేశారు.

## 3న మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఈ నెల 3న మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం పెద్దపల్లి పట్టణం లోని బంధం పల్లి స్వరూప గార్డెన్‌లో ఉదయం నిర్వహిస్తున్నట్లు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్, కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ సమావేశానికి ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో మున్నూరు కాపులు పార్టీలకు అతీతంగా తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశానికి కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపి వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు అనుమాల మహేష్, యువత రామగిరి మండలం అధ్యక్షులు బీటి సందీప్, సికింద్రాబాద్ నియోజక వర్గ మున్నూరు కాపు యువత అధ్యక్షులు బాలకృష్ణ, పూదరి కిషన్ తదితరులున్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.



వేములవాడ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు న్యాత నవీన్ (లడ్డూ) జన్మదిన వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ యువ నాయకులు న్యాత నవీన్ మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో నా ఆశీర్వాదం నవీన్‌పై ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వేను తనిఖీ చేసిన ఆర్డీఓ

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం నిమ్మపల్లి, కొనరావుపేట, మల్కాపేట గ్రామాల్లో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను శుక్రవారం ఆర్డీఓ రాజేశ్వర రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎన్యూమరేటర్ బ్లాక్ చేపడుతున్న సర్వేను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఇక్కడ ఎంపిడిఓ శంకర్, తహశీల్దార్ విజయ భాస్కర్ రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో వైభవంగా దీపావళి వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలో గురువారం దీపావళి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాజన్న ఆలయంలో దీపావళి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. నాగిరెడ్డి మండపంలో హోమం నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు, లక్ష్మీదేవికి పూజలు జరిగాయి. సాయంత్రం ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన శావలపై పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు. భక్తులు, పట్టణ ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దీపావళి వేడుకల్లో పాల్గొని టపాసులు కాల్చారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ దీపావళి టపాసులు కాల్చారు. పట్టణంలో దీపావళి సందర్భంగా దుకాణదారులు లక్ష్మీ పూజలు చేసుకున్నారు. పట్టణమంతా దీపాల వెలుగులతో విరాజిల్లింది.

# బోయినిపల్లి నూతన మార్కెట్ కమిటికి సన్మానం

బోయినిపల్లి, ప్రభాత వార్త:



నూతనంగా నిమితులైన బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, డైరెక్టర్లు గుడి శేఖర్ రెడ్డి, గంగిపల్లి లచ్చయ్య, కల్లెపల్లి సతీష్, మెరుపుల మహేష్, అద్దంకి రమేష్, రోమాల అజయ్ లకు శాలువాలతో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కట్ల లచ్చయ్య సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పులి లక్ష్మిపతి గౌడ్, మాజీ ఎంపిటిసి ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగుల వంశీ గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఐరెడ్డి రాజ్యలక్ష్మి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కౌడగాని వెంకటేష్, మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగుల కనుకయ్య, కట్ల లచ్చయ్య, సాంబలక్ష్మి, జోగు రవీందర్, పిట్టల రమేష్, జంగ సత్యం, జగిరి శోభన్, ఏనుగుల ప్రశాంత్, ఎండి. హుస్సేన్, కొలుపుల ప్రవీణ్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు గుడి శేఖర్ రెడ్డి, గంగిపల్లి లచ్చయ్య, మెరుపుల మహేష్, అద్దంకి రమేష్, కల్లెపల్లి సతీష్, రోమాల అజయ్, కాంగ్రెస్ నాయకులు ఎండి. నజీర్, పొరెడ్డి మల్లారెడ్డి, కరుణాకర్, మహిపాల్ రెడ్డి, రాజేందర్, మండల శ్రీనివాస్, రఫీ, శ్రీనివాస్ రెడ్డి, బోయిని మల్లేశం, జలంధర్, కమల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కిషన్‌రెడ్డికి జాతీయ సేవా రత్న అవార్డు

**- నేడు హన్మకొండలో ప్రధానం**

**- అంజలీ మీడియా చైర్మన్ కూచన రాజు వెల్లడి**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

అంజలీ మీడియా గ్రూప్, అందరి టివి 10వ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని కాకతీయ పురస్కారాల పేరిట ఏర్పాటు చేసిన అవార్డుకు జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి ఎంపికయ్యారని అంజలి మీడియా చైర్మన్ కామిశెట్టి రాజు, ఆర్గనైజర్ కూచన నాగజ్యోతిలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారిని ఎంపిక చేశామని అందులో మాజీ సర్పంచ్, జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి చేస్తున్న సామాజిక సేవలను గుర్తించామని ఆయనతో పాటు జగిత్యాల జిల్లా నుండి మరో ఐదుగురు అవార్డులు అందుకోనున్నారని వారు చెప్పారు. జగిత్యాలలో శుక్రవారం రాజు, నాగజ్యోతిలు వివరాలు వెల్లడించారు. జిల్లాలోని బుగ్గారంకు చెందిన నక్క రాజు ఆధ్యాత్మిక, విద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్నందుకు ఆయనకు కాకతీయ మహానంది అవార్డు, ట్రక్ సింగర్ మాన్యం రవికుమార్, ఆపదలో ఉన్నవారికి రక్తదానాలు చేయిస్తూ తాను చేస్తున్న చింత



సుధీర్, వైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న కోరుట్లకు చెందిన గాండ్ల మధురిమ, జగిత్యాలకు చెందిన పడాల మమత, రక్తదానాలు చేయించడంలో దాతలను ప్రోత్సహిస్తున్న కోరుట్ల గణేష్‌లు అవార్డులు తీసుకుంటున్నారని వివరించారు. హన్మకొండలోని నేరెళ్ల వేణుమాదవ్ ఆడిటోరియంలో నేడు అవార్డులను ప్రముఖులచే ప్రధానం చేయనున్నామని రాజు, నాగజ్యోతిలు వివరించారు.

# అకాల వర్షాలతో అన్నదాతల్లో ఆందోళన

పాలకుర్తి, ప్రభాత వార్త:



అకాల వర్షాలతో మండలంలోని అన్నదాతల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. పంట చేతికొచ్చే ఈ సమయంలో అకాల వర్షం అన్నదాతల కు అపార నష్టాన్ని తీసుకువచ్చే విధంగా మారింది. కొన్నిచోట్ల వరికోతలు ప్రారంభం కావడం, మరికొన్ని చోట్ల ధాన్యం కల్లాలకు చేరడంతో వర్షం కల్లాలను ముంచెత్తింది. ఆరుగాలం శ్రమించే రైతులకు పంట చేతికి వచ్చే సమయంలో ఏదో విధంగా నష్టాన్ని తీసుకువస్తుండడంతో వారి కష్టానికి ఫలితం దక్కకుండా పోతుంది. వ్యయప్రయాసలకు ఓర్చుకోని అందినంతా పెట్టుబడి పెట్టి ఆశతో ఉన్న రైతులకు ఈ అకాల వర్షాలు అవరోధంగా మారాయి. మరో రెండు మూడు రోజులు ఓ మోస్తారు వర్షాలు పడతాయని సంకేతాలు ఉండడంతో రైతులు మరింత ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం మండల వ్యవసాయ అధికారి ప్రమోద్ కుమార్, జయ్యారం, పాలకుర్తి గ్రామాలను సందర్శించి అకాల వర్షాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు పలు సూచనలు ఇచ్చి వారిని ఓదార్చారు. అంతేకాకుండా రెండుమూడు రోజుల పాటు వాతావరణం అనుకూలంగా ఉండే అవకాశాలు లేదు కాబట్టి కోతలను తాత్కలికంగా వాయిదా వేసుకోవాలని ఆయన సూచించారు.

# కొండగట్టు అంజన్న ఆలయంలో దీపాలంకరణ

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో దీపావళి సందర్భంగా ఆలయంలో దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీరామ.... స్వస్తిక్.... ఓం... ఆకారంలో దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న ప్రభుత్వ విప్

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి క్షేత్రంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం దర్శించుకున్నారు. దేవాలయంలోని శ్రీశారదాంబ, శంకరాచార్యులను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు, వేద పండితులు స్వామివారి శేష వస్త్రంతో పాటు ప్రసాదాన్ని ఆయనకు అందించారు.

# రక్తంతో ఆర్ట్ వేయించిన ఫోటో ఎమ్మెల్యే కు అందజేత

మల్యాల, ప్రభాత వార్త:

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన మల్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులైన కటకం వినయ్ కుమార్ ఏకంగా తన రక్తంతో ఎమ్మెల్యే సత్యం ఫోటోను ఆర్ట్ వేయించి ఎమ్మెల్యే పై ఉన్న తన అభిమానంను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆ ఫోటో ప్రేమ్ ను స్వయానా ఎమ్మెల్యే ఇంటి వద్దకు వెళ్ళి ఎమ్మెల్యే సత్యం కు అందించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యపు శంకర్, నాయకులు కంచర్ల లక్ష్మణచారి పాల్గొన్నారు.



# మంథని వార్త



# మహాలక్ష్మి ఆలయంలో వైభవంగా ధనలక్ష్మి పూజలు

మంథని - ప్రభాతవార్త



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో వేద పండితుల ఆధ్వర్యంలో ధనలక్ష్మి పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వేదికపైన అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించి ధనలక్ష్మి పూజలను నిర్వహించారు. ఈ పూజలో పేర్లు నామోదు చేసుకున్న భక్తుల గోత్ర నామాలతో ఆశీర్వచనంతో పాటు అమవార ప్రసాదాన్ని అందించారు. అదేవిధంగా ఉదయం నుండి అమ్మవారి ప్రధాన దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు మార్పాక ప్రశాంత్, అవధానుల శ్రీకాంత్‌లతో పాటు అధిక సంఖ్యలో భకు_లు పాల్గొన్నారు. అదేవిధంగా దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో వ్యాపారస్థులు, ఇండ్లలో అందరు భక్తి శ్రద్దలతో లక్ష్మి పూజలు నిర్వహించారు.

# మంథనిలోని శీలేశ్వర సిద్దేశ్వర దేవాలయంలో కార్తీక భజనలు

మంథని - ప్రభాతవార్త



కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలోని శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస భజన కార్యక్రమం ఈనెల 2నుండి డిసెంబర్ 2 వరకు నెల రోజుల పాటు భజన కార్య క్రమాన్ని నిర్వాహకులు ఏరా ్పటు చేశారు. ఈ దేవాలయంలో గత రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ భజన కార్యక్రమంలో మంథని పట్టణానికి చెందిన అన్ని వీధుల్లో నుండి భజనపరులు పాల్గొంటారు. ఈ దేవాలయంలో నెల రోజుల పాటు సాయంత్రం 7గంటల నుండి రాత్రి 9గంటల వరకు భజన కార్యక్రమం నిర్వహించ బడుతుందని నిర్వాహకులు తెలిపారు. మంథనిలో ప్రసిద్ది చెందిన శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర దేవాలయంలో గత మూడు సంవత్సరాల నుండి ఆలయంలో భక్తులు నిత్యాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# మార్కెట్ డైరెక్టర్ లచ్చయ్య కు ఘన సన్మానం

బోయినిపల్లి, ప్రభాత వార్త:



మార్కెట్ డైరెక్టర్ గా బూరుగుపల్లి గ్రామం నుండి ఇటీవల కాలంలో నియామకమైన గంగిపల్లి లచ్చయ్యకు ఘన సన్మానం బూరుగుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... బూరుగుపల్లి గ్రామానికి డైరెక్టర్ పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

**-ఉత్సాహంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు -విజేతలకు బహుమతులు అందించిన డీఎస్పీ రఘుచందర్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : గెలుపోటములను సమానంగా తీసుకోవాలని జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని క్లబ్‌లో ఎస్‌జిఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి అండర్ 14,అండర్ 17 పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎస్పీ రఘుచందర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని ఈరోజు ఓడిన వారు బాధపడకుండా ముందుముందు




జరిగే పోటీల్లో గెలుపొందే విధంగా శిక్షణ పొందాలని అలాగే గెలుపొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో జగిత్యాల జిల్లాకు పేరు తేవాలని అన్నారు. అలాగే గెలుపొందిన విద్యార్థులకు పథకాలను,పిడి పిఈటిలకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి రాంనాయక్, సీనియర్ జర్నలిస్టు ఈనాడు రంగారావు,పెటా జిల్లా అధ్యక్షుడు పడాల విశ్వ ప్రసాద్,కార్యదర్శి అశోక్,కార్యక్రమ నిర్వాహకులు మద్దిపెల్లి శ్రీనివాస్,పిడి,పిఈటిలు శ్రీనివాస్, సాగర్, కోటేశ్వర్, జామునరాణి, విజయ,పోడేటి శ్రీకాంత్,సత్యనారాయణ, బాణేష్, మహేష్, నరేష్,గౌతం,మని పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలంలో శుక్రవారం రోజున సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలలో సామాజిక, ఆర్థిక,ఉపాధి,రాజకీయ,కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) సమర్థవంతంగా కొనసాగించారు.ఇందులో భాగంగా శుక్రవారం రోజున 750 ఇండ్ల సర్వే చేయడం జరిగింది. ఈ సర్వేలో సూపర్‌వైజర్లు,ఎన్యుమరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పోగుల చిన్న నర్సయ్య మృతి భాధకరం

**న- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

సారంగాపూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రంగపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన పోగుల చిన్న నర్సయ్య మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.మృతి చెందిన విషయం తెలుసుకున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గ్రామంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈయన మరణం చాలా బాధకరమని సంతాపం వ్యక్తం చేశారు.ఆయనతో పాటు ధర్మపురి ఎఎంసి డైరెక్టర్ రాముడుగు రవి,మాజీ ఎంపిటిసి సభ్యులు,మాలెపు విమల సుధాకర్,ఎల్లయ్య, ధర్మయ్య, శంకర్,కిట్టు,యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ దడంగుల లవన్,రంగపేట గ్రామ శాఖ అధ్యక్షులు పల్లపు నరేష్,మాజీ ఉపసర్పంచ్ శ్రీను,తుంగూర్ దండగుల ధర్మపురి సురేష్,నర్సులు,అరుణ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిడి కార్మికులకు గోడ గడియారాలు పంపిణీ

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండలం జన గ్రామానికి చెందిన బిడి కంపెనీ నిర్వాహకుడు గుడ్ల విజయ్‌కుమార్ దీపావళి పండుగ సందర్భంగా 250 మంది బిడి కార్మికులకు గోడ గడియారాలు పంపిణీ చేశాడు.దీపావళి సందర్భంగా బిడి కార్మికులకు తమ వంతు ఏదైనా ఒక కానుకగా ఇవ్వాలని భావించి సుమారు 50 వేల విలువ చేసే గోడ గడియారం కొనుగోలు చేసి వారికి పంపించడం జరిగిందని విజయ్ కుమార్ తెలిపాడు.

## ఉద్యోగం ఇప్పిస్తానని ఆన్‌లైన్ మోసం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

పార్ట్ టైం ఉద్యోగం ఇప్పిస్తానని మాయ మాటలు చెప్పి ఆన్‌లైన్ ద్వారా డబ్బులు తీసుకొని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన గొల్లపల్లి మండల పోలీసులు.వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శంకర్‌రావుపేట గ్రామానికి చెందిన ఒక మహిళకు ఐదు నెలల క్రితం పెద్ద కంపెనీలో పార్ట్‌టైం ఉద్యోగం ఇప్పిస్తానని గుర్తు తెలియని వ్యక్తి మాయ మాటలు చెప్పడంతో నమ్మిన మహిళ మూడు లక్షల 19 వేల రూపాయలు ఆన్‌లైన్ ద్వారా పంపించింది.కానీ పార్ట్ టైం ఉద్యోగం పెట్టించకపోవడంతో మోసపోయానని గ్రహించిన మహిళా గొల్లపల్లి పోలీసులను ఆశ్రయించింది దీంతో కేసు నమోదు చేశారు.జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు సైబర్ క్రైం డిఎస్పీ డి.వెంకటరంగారెడ్డి, జగిత్యాల డిఎస్పీ రఘుచందర్‌ల పర్యవేక్షణలో ధర్మపురి సిఐ ఎ.రాంనర్సింహారెడ్డి,గొల్లపల్లి ఎస్సై సిహెచ్ సతీష్,సైబర్ టీం ఆర్ఎస్సై ఆర్‌కృష్ణ,పోలీస్ సిబ్బంది ఒకటీంగా ఏర్పడి నిందితుని గురించి కాల్ డేటా పరిశీలించి టెక్నికల్ టీం సహకారంతో ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా నిమ్మలపల్లి గ్రామానికి చెందిన పచ్చిపాల గౌరీ శంకర్‌గా గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు గొల్లపల్లి ఎస్సై సతీష్ తెలిపారు.కేసు చేధించడంలో తమవంతు పాత్ర పోషించిన పోలీస్ సిబ్బందిని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించారు.

## ప్రమాదకరంగా మారిన రోడ్డు మరమ్మత్తు చేయించిన బిఆర్ఎస్ నేత చంద్రారెడ్డి

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలోని జగిత్యాల మూల మలుపు వద్ద రోడ్డు ప్రమాదకరంగా మారి ప్రమాదాలు జరుగుతుండగా గమనించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత ఏలేటి చంద్రారెడ్డి,శుక్రవారం తాత్కాలిక మరమ్మత్తులు చేయించారు.చంద్రారెడ్డిని పలువురు ప్రజలు అభినందించారు.ఇట్టిరోడ్డును మరమ్మత్తులు చేయించాల్సిన రహదారులు భవనముల శాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారించడం పట్ల ప్రయాణికులు,వాహన చోదకులు,ప్రజలు,ప్రతిపక్ష నేతలు ఆర్ అండ్ బి అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు ప్రతిస్పందించి రోడ్డును శాశ్వత మరమ్మత్తులు చేయించాల్సిందిగా ఆ శాఖను కోరుతున్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వే

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలంలో శుక్రవారం 49 మంది ఎనిమినేటర్‌తో సమగ్ర సర్వే నిర్వహించినట్లు ఎంపీడీవో భాస్కరరావు తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలలో సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ కుల సర్వే పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజలి,హరిబాబులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శిగా న్యాతరి

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శిగా ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన న్యాతరి పోచయ్యను రాష్ట్ర అధ్యక్షుడు సీమ సీనన్న ప్రకటించారు. నా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్యయాదవ్,రాష్ట్ర నాయ కుడు బింగి రాజు,జిల్లా నాయకుడు నూనె రాజేషము లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా దీపావళి పండుగ

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం దీపావళి పండుగను కేదారేశ్వర వ్రతాలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని కేదారేశ్వరుని వేడుకున్నారు. ఆయా గ్రామాలలో ఉన్న దేవాలయాలను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలం కరిం చారు. పిల్లలు పెద్దలు అనే తారతమ్యం లేకుండా బాణసంచా తేల్చారు.

## రోడ్డుప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద గురువారం ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు,బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన రేచవేని లస్మయ్య,యంసాని రమేష్‌లకు చెందిన ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో లస్మయ్యకు తలకు తీవ్రగాయాలు అయ్యాయి.108 అంబులెన్స్‌లో జగిత్యాలకు తరలించారు.అక్కడి నుండి కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.తలలో రక్తం గడ్డ కట్టిందని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించాలని డాక్టర్లు సూచించడంతో హైదరాబాద్ తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడని బంధువులు తెలిపారు.జగిత్యాల-ధర్మారం ప్రధాన రహదారిపై గొల్లపల్లి మండల కేంద్రంలో డివైడర్లు లేకపోవడం నిత్యం వాహనాల రద్దీతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను దీపావళి పండుగను పురస్కరించుకొని బోయినిపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వివిధ అంశాల మీద చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ జడ్పిటిసి పులి లక్ష్మిపతి గౌడ్, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగుల కనకయ్య, మాజీ సర్పంచ్ సాంబలక్ష్మి రాజ్యం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దీపావళి వేడుకలు

**- జిల్లా కలెక్టర్**





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లా లో ఘనంగా దీపావళి వేడుకలు నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మండెపల్లిలోని వృద్ధాశ్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ దీపావళి వేడుకల ఘనంగా జరుపుకున్నారు. స్వీట్లు పంచారు. వృద్దులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం పాల్గొన్నారు.

# సర్వేను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్





**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండలం తాడూర్, బద్దెనపల్లిలో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎన్యూమరేటర్ బ్లాక్ చేపడుతున్న సర్వేను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఇక్కడ జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, ఎంపిడిఓ లక్ష్మినారాయణ, తహవీల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జైళ్లలో.. పేదలే అధిక సంఖ్యలో మగ్గుతున్నారు

**ప్రజలకు పోలీసులతో లాభం అంతంత మాత్రమే**

**తెలంగాణ ఐపిఎస్ అధికారి సంచలన వ్యాఖ్యలపై.. సర్వత్ర హర్షం**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను నేడు ప్రపంచ దేశాలు దిక్సూచిగా స్వీకరిస్తున్నారు. అలాంటిది మన దేశంలో అనేక రాష్ట్రాలలో అత్యధిక శాతం జైళ్లలో 90శాతంపైగా పేద ప్రజలు మగ్గుతున్నారని, అందులో కొంత మందికి, ఎందుకు అరెస్టు అయ్యామో..? ఏ కేసులో అరెస్టు అయి, జైలుకు వచ్చామో కనీస విషయం తెలియదు. అని, అవేదన వ్యక్తం చేసింది ఎవరో కాదు.. హక్కుల సంఘాల కార్యకర్తలు కాదు.. కమ్యూనిస్టులు అంతకన్న కాదు.. మావోయిస్టులు అసలే కాదు.. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఓ ఐపిఎస్ సీనియర్ అధికారి ఈ మాటలు మాట్లాడడం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఆయన నిజాయితీకి.. నిష్పక్షపాతమైన మాటలకు సర్వత్ర చేతులెత్తి హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన తెలంగాణ పోలీస్ అకడమిక్ డైరెక్టర్ వికె సింగ్ అన్న మాటలు సోషల్ మీడియాలలో అబాలగోపాలాన్ని సృష్టిస్తున్నాయి. ఇంక ఆ అధికారి పండుగ పూట రెండు రోజుల క్రితం ఎమన్నారంటే.. ప్రజలు, పోలీసులు వేరే వేరు కాదు.. యూనిఫాం లేని ప్రతిపౌరుడు ఒక పోలీసే.. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న పోలీసులతో ప్రజలకు అంతంత మాత్రంగానే లాభం జరుగుతుంది. దేశంలో క్రిమినల్ జస్టిస్ విధానం ప్రజలకు విరుద్ధంగా ఉందని ఆ ఐపిఎస్ అధికారి ఆవేదన వ్యక్తం చేసారు. దేశంలోని పోలీస్ అకాడిమీలు అన్ని డంపింగ్ యార్డులుగా మారాయని, ఈ అకాడమిలో శిక్షణ తీసుకుంటున్న పోలీసుల వల్ల సమాజానికి పెద్ద ఉపయోగం లేదని, ఆయన ఉన్నది ఉన్నట్లుగా కుండ బద్దలు కొట్టడంతో మేదావి వర్గాలు, పాలకవర్గాలు, విప్లవ పార్టీల సానుభూతి వర్గాలు ఆలోచనలో పడ్డారు. పోలీసులు సామాజిక కార్యకర్తలుగా వ్యవహరించాలని, అప్పుడే ఫ్రెండ్లీ పోలీస్ అన్న పదానికి స్వార్ధకథ చేకూరుతుందన్నారు. ఇక్కడ జరుగుతున్నదంత డబ్బు, అధికారం ఉన్నవాళ్లతోటే పోలీసులు స్నేహంగా ఉంటున్నారని, సాధారణ పౌరునితో, సోదర భావంతో మసలుకోవడం లేదన్నారు. ఇందు వల్లనే పోలీసులు ప్రజలకు దగ్గర కాలేకపోతున్నారని, ఆ సీనియర్ ఐపిఎస్ అధికారి అనడం పోలీస్ శాఖను ఆలోచనలో పడేవేస్తున్నది. నాటి బ్రిటిష్ కాలం నాటి ఆనావాయితీ ఇప్పటికి పోలీస్ శాఖలో కొనసాగుతుందని, పోలీసులు, ప్రభుత్వానికి జవాబు దారి కాదు అని, చట్టానికి, న్యాయానికి మాత్రమే పోలీసులు జవాబు దారి అని, ఆయన అనడం అన్ని వర్గాల ప్రజలు చేతులెత్తి మొక్కుతున్నారు. పోలీస్ అకాడమిలలో ఇస్తున్న శిక్షణ గ్రౌండ్ లెవల్‌కు లింక్ అయి ఉండాలి.. పోలీస్ శిక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నాయి. దాని వల్ల ఆశించినంత లాభంలేదని డైరెక్టర్ వికె సింగ్ అన్నారు. పోలీస్ శిక్షణ కేంద్రాలు, కాలేజీలు, స్కూళ్లు కావని.. ప్రజలతో, పోలీసులు ఎలా ప్రవర్తించాలి అనేది శిక్షణలో నేర్పించాలి. నిజజీవితంలో వాస్తవికతకు పోలీసులు చెప్పిన మాట ప్రజలు వింటున్నారు. అయినప్పటికి ప్రజలకు, పోలీసులతో ఎలాంటి సత్సంబంధాలు లేకుండా పోయాయని, దేశంలో క్రిమినల్ జస్టిస్ సిస్టం ప్రజలకు విరుద్ధంగా ఉందని, ఆయన విచారం వ్యక్తం చేసారు. దేశంలో ఎంతో మంది పోలీసులు విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోతున్న, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్న, ప్రజల నుంచి ఆశించిన మేరకు ప్రశంసలు లభించడంలేదని, ఐపిఎస్ సీనియర్ అధికారి నేటి వ్యవస్థకు దర్పణంగా మాట్లాడిన మాటలు రెండు రోజులుగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియాలలో అన్ని వర్గాల ప్రజల మన్నలను పొందుతున్నాయి. ఇప్పటికైన పాలక ప్రభుత్వాలు దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలంటే.. ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉచిత న్యాయసేవ, కల్పించినప్పుడే 140 కోట్ల మంది భారత ప్రజానికానికి ఆశించిన న్యాయం అందిరికి అందుబాటులోకి వస్తుందని, అవకాశవాద ఉచితాలను ప్రజల ముందుంచి, ప్రజాస్వామ్య వ్యవస్థను దాని ఆర్థిక మూలాలకు సన్నగిల్లే ప్రమాదం పొంచి ఉన్నదని, మేధావి వర్గాలు, ఆర్థిక నిపుణులు, పాలక ప్రభుత్వాలకు ముందస్తు ప్రమాదాలను పసిగట్టి హెచ్చరిస్తున్నారు.

# జిల్లాస్థాయి పాఠశాలల చెస్ ఎంపిక పోటీలు



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలో మినీ స్టేడియంలో జిల్లాస్థాయి పాఠశాలల అండర్ 14,అండర్ 17 బాల బాలికల చెస్ ఎంపిక పోటీలను నిర్వహించినట్లు జిల్లా విద్యాధికారి బి.జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు.ఇందులో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారని,ఇందులో ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరిగే ఉమ్మడి జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా క్రీడల కార్యదర్శి లక్ష్మిరాం నాయక్ తెలిపారు.ఈ పోటీల నిర్వహణలో పిడిలు అంజయ్య, కోటేశ్వర, మల్లేశ్వరి, వెంకట్‌లక్ష్మి, జమూనాలు పాల్గొన్నారు.

## ఇంటింటి కుటుంబ సర్వేను

# పకడ్భందీగా నిర్వహించాలి

**- జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్**





**మల్యాల, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్భందీగా నిర్వహించాలని జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం మల్యాల, ముత్యంపేట గ్రామాలలో చేపట్టిన ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వేలో భాగంగా ప్రాథమికంగా చేపడుతున్న ఇంటింటికి స్టిక్కరింగ్ విధానాన్ని ఆయన పరిశీలించారు. అంతేకాకుండా స్టిక్కరింగ్ వేసిన పలు ఇండ్లను సందర్శించి సర్వే సిబ్బందికి తగు సూచనలు చేశారు. సర్వేలో ఎటువంటి లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్‌డివో మధుసూదన్, మండల ప్రత్యేక అధికారి డిసిఓ మనోజ్ కుమార్, తహశీల్దార్ మునిందర్, ఎంపిడివో స్వాతి, ఎంపివో ప్రవీణ్ తో పాటు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు ప్రణాళికలు


**- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రతి ఎన్యూమరేటర్ తనకు కేటాయించిన ఎన్యూమరేషన్ బ్లాక్ పరిధిలో సర్వేను సకాలంలో పూర్తి చేసేందుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సూచించారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రామగుండంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల సర్వేకు సంబంధించి శిక్షణ, మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించాలని సూచించారు. సర్వే షెడ్యూల్ ప్రజలకు ముందస్తుగా అందజేయాలని, సర్వే సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకునేలా ప్రచారం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రామగుండం మున్సిపల్ కమిషనర్, రామగుండం తహశీల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌లో చేరిక

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలంలోని రాగినేడు గ్రామానికి చెందిన కార్మిక నాయకుడు పెర్క రాజమల్లు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. ఉమ్మడి జిల్లా కార్యదర్శి బొంకూరి సురేందర్ సన్నీ ఆధ్వర్యంలో పార్టీ ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి రాజమల్లుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సురేందర్ రెడ్డిని సన్నీ సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎఐఎఫ్‌బి అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో పోటీ పడి విజయం సాధించేలా పని చేయాలని నాయకులకు సురేందర్ రెడ్డి సూచించారు.



## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి దివంగత ఇందిరా గాంధీ జయంతి వేడుకలు గురువారం గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వర్ధంతి పురస్కరించుకుని ఇందిరా గాంధీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రధానిగా ఆమె దేశానికి చేసిన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, నాయకులు అంజయ్య, అస్లాం, రఘువీరా ప్రసాద్, అంజాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నాగరాజు, అరుణ్, దండవేణి శ్రీనివాస్, అంజిరెడ్డి, గొల్లపల్లి రాజయ్యలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మాలల ఐక్యత, అభివృద్ధి సమావేశ కరపత్రం ఆవిష్కరణ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఈనెల 3న కరీంనగర్ లో జరిగే మాలల ఐక్యత, అభివృద్ధి సమావేశ కరపత్రాన్ని శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో మాలలు అన్ని రంగాలలో వెనుకబడ్డారని, రాష్ట్రం సిద్ధించిన తర్వాత మాలల పై ఒక పథకం ప్రకారం సోదర ఎస్‌సి కులాల వాళ్ళు తప్పుడు విష ప్రచారం చేస్తూ దురుద్దేశంతో అబాండాలు వేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో మాలలు విద్య, వైద్యం, వ్యాపారం, సాంకేతిక, రాజకీయ, సాంస్కృతిక మొదలగు రంగాల్లో మాలలు ఏకమై క్రియాశీలక పాత్ర వహించాలని అన్నారు. ఐక్యత సమావేశానికి విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువకులు, మహిళలు, రైతులు, రాజకీయ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు సొల్లు బాబు, పాక సతీష్, పసుల స్వామి, తొగరు బుచ్చయ్య, సొల్లు దశరథం, తొగరు బిక్షపతి, కత్తెరమల్ల సదానందం, తొగరు స్వామి, కోడం నరసింగం, సందమల్ల నరేష్, చౌడమల్ల నరేష్, జంగా అనిల్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ గవర్నర్‌ను కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి రాజేశంగౌడ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

హైదరాబాద్ రాజ్ భవన్‌లో తెలంగాణ గవ ర్నర్ జిష్ణుదేవ్‌శర్మను మాజీ



మంత్రి జి.రాజేశం గౌడ్ త్రిపుర చీఫ్ జస్టిస్ టి.అమర్నాథ్‌గౌడ్,ప్రమోద్ అగ్రవాల్ కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదర్శరైతు వ్యవస్థను కొనసాగించాలి

కేసముద్రం, నవంబర్ 1, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఆదర్శరైతు వ్యవస్థను తిరిగి కొనసాగించాలని, ప్రభుత్వం రైతులకు అండగా నిలవాలని ఆదర్శ రైతు కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తండ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేసారు. మండలంలోని ఆదర్శ రైతులతో స్థానిక రైతువేదిక భవనంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి సిఎంగా కొనసాగిన సమయంలో వ్యవసాయ రంగంలో రైతులకు చేదోడువాదోడుగా ఉంటూ సలహాలు సూచనలు అందించేందు నిర్వహించిన ఆదర్శరైతు వ్యవస్థలో ఆదర్శరైతులుగా కొనసాగిన వారంతా గ్రామస్థాయిలో ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. ఆదర్శరైతుల సేవలను గుర్తిస్తూ అప్పటి ప్రభుత్వం నెలకు రూ.1000 చొప్పున పారితోషికం కూడా చెల్లించిందన్నారు. కాగా గత తొమ్మిదేళ్ల పాలనలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఆదర్శ రైతులను గుర్తించకుండా పక్కకు పెట్టిందని వాపోయారు. ప్రస్తుత ప్రభుత్వం ఆదర్శరైతు వ్యవస్థను పునఃప్రారంభించి వ్యవసాయ రంగ పటిష్టతకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి కేసముద్రం మండల ఆదర్శరైతుల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఉమ్మగాని ప్రభాకర్‌గౌడ్, బండి వీరభద్రయ్య, ఉపాధ్యక్షుడిగా బానోతు రూప్‌సింగ్, సహాయ కార్యదర్శిగా దాసరి యాకయ్య, కాషాధికారిగా కొమ్ము యాకయ్య, రూపిరెడ్డి కళావతి, బానోతు అమ్మిలాల్‌ను ఎన్నుకున్నారు.

## తాటిపల్లి గురుకులంలో దీపావళి వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త:

మండలంలోని తాటిపల్లి గురుకుల కళాశాలలో దీపావళి దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ పూజలు జరిపారు. అంతేకాకుండా నరకాసుర వధ నాట్యంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో గురువారం కాట్రపల్లి గ్రామంలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ... సర్దార్ వల్లభాయ్ పటేల్ తెలంగాణ మర్చిపోలేరని, నిజాం ప్రభుత్వం మెడలు వంచి సైనిక చర్య ద్వారా తెలంగాణకి స్వాతంత్ర్యం ఇప్పించడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాముల కుమార్, మండల ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేడ్ల చైతన్య రెడ్డి, దేవగౌడ, గోపగాని సమ్మయ్య, బేతి తిరుపతి రెడ్డి, తాళ్లపల్లి అనిల్, ముప్పు కోటి, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో గురువారం కాట్రపల్లి గ్రామంలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ... సర్దార్ వల్లభాయ్ పటేల్ తెలంగాణ మర్చిపోలేరని, నిజాం ప్రభుత్వం మెడలు వంచి సైనిక చర్య ద్వారా తెలంగాణకి స్వాతంత్ర్యం ఇప్పించడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాముల కుమార్, మండల ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేడ్ల చైతన్య రెడ్డి, దేవగౌడ, గోపగాని సమ్మయ్య, బేతి తిరుపతి రెడ్డి, తాళ్లపల్లి అనిల్, ముప్పు కోటి, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ఎస్టీ తండాలలో బీటి రోడ్డుల నిర్మాణ పనులకు 1 కోటి 66 లక్షలు,ఎస్టీ తండాల్లో పాఠశాలల అదనపు తరగతి గదుల నిర్మాణానికి 1 కోటి 2 లక్షలు,జగిత్యాల జిల్లా కేంద్రంలో గిరిజన భవన్‌కు 5 లక్షల ఎస్టీ నిదులు కేటాయించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

## పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

సారంగాపూర్,ప్రభాతవార్త :



మండలంలోని రేచపల్లి గ్రామంలో పలువురు మృతుల కుటుంబాలను మాజీ మంత్రి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు.గ్రామానికి చెందిన వొడ్నాల రామన్న ఇటీవల మరణించగా శుక్రవారం మున్నూరుకాపు సంఘ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు.మాజీ మంత్రి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆయన వెంట నాయకులు కొండ్ర రామచంద్రరెడ్డి,ఎండి ఇబ్రహీం,ఆకుల రాజిరెడ్డి,బొడుగం తిరుపతిరెడ్డి,ఆనంద్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ప్రసాద్‌గౌడ్,రామడుగు రవి,ఆసాధి రాజన్న,బేర మహేష్,మద్దులపల్లి సతీష్,బాస మల్లన్న,మున్నూరుకాపు సభ్యులు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బజరంగ్‌దళ్ మండల శాఖ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు ఏర్పాటు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలో బజరంగ్‌దళ్ మండల శాఖఆధ్వర్యంలో గ్రామ కమిటీ వేయడం జరిగింది.ఇందులో భాగంగా గ్రామానికి చెందిన దడిగొప్పుల అశోక్‌ను కన్వీనర్‌గా,గంగాధర సునీల్‌ను కో కన్వీనర్‌గా,అలాగే తడగొండ రిశ్వంత్‌ను ప్రచార కార్యకర్తగా నియమిస్తున్నట్లు గొల్లపల్లి మండల బజరంగ్‌దళ్ కమిటీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గోరక్షక ప్రముఖ్ అధ్యక్షులు ఆడెపు నరేష్,బజరంగ్‌దళ్ మండల కో కన్వీనర్ ఎనగందుల రమేష్,విహెచ్‌పి మండల అధ్యక్షులు అరుణ్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### మోతె చెరువు అక్రమణకు అక్రమంగా మొరం(మట్టి) పోస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని ఆర్డీవో మధుసూదన్ అప్పగించిన గంగపుత్ర సంఘ నాయకులు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం మోతె చెరువు అక్రమణ కోసం మొరం మట్టిని పోస్తుండగా మోతె గంగపుత్ర నాయకులు అడ్డుకొని ట్రాక్టర్లను ఆర్డీవో కార్యాలయంకు తరలించారు.అక్రమణ అడ్డుకోవడంలో మోతె గంగపుత్ర సంఘ అధ్యక్షులు అరుముల్ల శంకర్ మాజీ ఎంపిటిసి రొక్కం రాజశేఖర్‌రెడ్డి మాజీ సర్పంచ్ స్వప్న రాజేశ్వర్‌రెడ్డి,మాజీ వార్డు సభ్యులు మొగుళ్ల గంగమల్లయ్య,సంఘ కార్యదర్శి చంద్రమౌళి,కోశాధికారి ప్రశాంత్,డైరెక్టర్ నర్సయ్య,నరేష్,రాకేష్,రాజేందర్,అజయ్,గంగపుత్ర సంఘ సభ్యులు గ్రామస్తులు ఉన్నారు.